అక్షర విజేత
రిపోర్టర్స్ కావలెను
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
సబ్ ఎడిటర్లు కావలెను.
ప్రారంభమైన అనతి కాలంలోనే తెలుగు రాష్ట్రాల ప్రజల అభిమానాన్ని చురగొంటూ తెలుగు మీడియా రంగంలో దూసుకుపోతున్న విజేత తెలుగు జాతీయ దినపత్రికకు సెంట్రల్ డిస్క్, జిల్లా టాబ్లాయిడ్‌లలో పని చేయుటకు సబ్ ఎడిటర్లు కావలెను.
ఎడిటింగ్ నైపుణ్యంతో పాటూ ఆకర్షణీయంగా పేజీనేషన్ చేయగలగాలి. కోరుకున్న వారికి వర్క్ ఫ్రం హోమ్ కల్పించబడును.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

సంపుటి-4 సంచిక-334 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ బుధవారం 26, మార్చి 2025 హైదరాబాద్ పేజీ:16 వెల రూ. 6/-

### మంత్రి వర్గ విస్తరణకు
# గ్రీన్‌సిగ్నల్
## ఏప్రిల్ 3న ప్రమాణ స్వీకారం



అక్షర విజేత, హైదరాబాద్:

తెలంగాణలో మంత్రివర్గ విస్తరణకు కాంగ్రెస్ అధిష్ఠానం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన నేపథ్యంలో కొత్తగా . నలుగురు కొత్త మంత్రులకు రేవంత్ రెడ్డి తన మంత్రి వర్గంలో అవకాశం కల్పించనున్నారు.. ఇక ఈ కొత్త మంత్రులు ఏప్రిల్ 3న ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు సమాచారం .. ఇది ఇలా ఉంటే ఇక నలుగురు మంత్రుల్లో ఇద్దరు బీసీలు, రెడ్డి, ఎస్సీ సామాజిక వర్గాలకు చెందిన వారికి మంత్రివర్గంలో చోటు దక్కవచ్చని అంటున్నారు.

-మిగతా2లో

## నా వ్యాఖ్యలు విత్ డ్రా చేసుకుంట
### స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

అక్షర విజేత, హైదరాబాద్:

తెలంగాణ అసెంబ్లీ తొమ్మిదోరోజు బడ్జెట్ సమావేశాల్లో వివిధ శాఖల పద్దులపై చర్చ కొనసాగుతున్నది. అయితే నిన్న సభలో తన వ్యాఖ్యల వల్ల ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి మనసు కష్టపడితే నా వ్యాఖ్యలను విత్ డ్రా చేసుకుంటానని

-మిగతా2లో



# ప్రజాస్వామ్యానికి గ్యారెంటీ లేని ప్రభుత్వ పాలన

ఎడిటర్ డా॥అనిల్ కుమార్


ఈ మధ్య ఒక పుస్తకావిష్కరణ సభలో పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విద్యార్థి ఉద్యమాలు, వారి పాత్ర గురించి గొప్పగా మాట్లాడారు. విద్యార్థులు విద్యార్థి సంఘాల్లో పని చేయాలని, రాజకీయాల గురించి ఆలోచించాలని, అప్పుడే మంచి రాజకీయాలు ఉంటాయని ప్రకటిం చారు. అంతేకాదు, యునివర్సిటీల్లో అన్ని భావాలపై చర్చలు జరగాలని, విద్యార్థుల పరస్పర అవగాహనకు అలాంటి చర్చలు చాలా అవసరమని చెప్పారు. కానీ ఆయన మాటలకు యూనివర్సిటీలో జరిగే చర్యలకు పూర్తి విరుద్ధంగా ఉన్నది. ఎందుకంటే, ఈ నెల 13న ఉస్మానియా యూనివర్సిటీ రిజిస్ట్రార్ పేరుతో ఒక సర్క్యులర్ విడుదలైంది. యూనివర్సిటీలో ఎలాంటి ఆందోళనలు, ధర్నాలు, ప్రదర్శనలు నిర్వహించకూడదని, ఆందోళనల పేరుతో యూనివర్సిటీనిర్వహణకు ఆటంకం కలిగిస్తున్నారని అందులో సారాంశం అనుమతి లేకుండా యూనివర్సిటీలోకి చొరబడటం, వర్సిటీ అధికారులు, సిబ్బందికి వ్యతిరేకంగా నినాదాలి వ్వడం, ధర్నాలు, ప్రదర్శనలు, ఆందోళనలు చేయడంలాంటి చర్యలకు ఎవరైనా పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని అందులో పేర్కొన్న హెచ్చరిక. ఏదైనా సమస్య ఉంటే సంబంధిత అధికారులను సంప్రదించాలని, అ తర్వాతే రిజిస్ట్రార్, ఇతర అధికారుల దగ్గరకు రావాలని సర్క్యులర్‌లో పొందుపర్చారు. ఇది పూర్తిగా అప్రజాస్వామికం, రాజ్యాంగ విరుద్ధం, ఇంకా చెప్పాలంటే నియంతృత్వం కూడా.

ఉస్మానియ విశ్వవిద్యాలయానిది వందేండ్ల చరిత్ర. ఎన్నో ప్రజా, విద్యార్థి ఉద్యమాలకు ఊపిరిపోసింది. పాలకుల విధానాలకు వ్యతి రేకంగా ఉద్యమాలు నిర్వహించింది. 1938లో ఏర్పడిన స్టేట్ కాంగ్రెస్ వందేమాతరం గీతాలాపన చేయాలని పిలుపు పాటించింది. విద్యార్థులు గేయాలపన చేస్తే విద్యార్థులను సస్పెండ్ చేస్తే వారికి మద్దతుగా సమ్మె నిర్వహించిన చరిత్ర ఉస్మానియాది. దీన్నిబట్టి అర్థం చేసుకోవచ్చు ఇక్కడి విద్యార్థుల చైతన్యం ఎలాంటిదో. చరిత్రలో అనేక కీలకమైన పరిణామాలకు ఉస్మానియా విద్యార్థుల స్ఫూర్తి, చైతన్యం, అన్యాయంపై ప్రశ్నించే గళమే కారణం.నిజాం ప్రభుత్వం మొదలు నేటి పాలకుల వరకు అవలంభించిన, అవలంభిస్తున్న ప్రజావ్యతిరేకత విధానాలపై వర్సిటీ విద్యార్థులు నిరంతరం పోరాడుతూనే ఉన్నారు.

-మిగతా2లో



## ఎస్ఎల్‌బీసీ సొరంగంలో
# మరో మృతదేహం వెలికితీత



**పురోగతి సాధించిన రెస్క్యూ**
**ప్రత్యేక అధికారి ఆధ్వర్యంలో రెస్క్యూ ఆపరేషన్**
**త్వరలో రెండు మృతదేహాలు గుర్తించే అవకాశం**

అక్షర విజేత, అమ్రాబాద్

ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో నెల రోజుల కిందట ప్రారంభించిన రెస్క్యూ ఆపరేషన్ పురోగతి సాధించింది. మంగళవారం ఉదయం రెస్క్యూ ఆపరేషన్‌కు వెళ్లిన సిబ్బందికి మృతదేహం ఆనవాళ్లు కనిపించాయి. అయితే ఆ మృతదేహాన్ని వెలికి తీసి మధ్యాహ్నం ఒంటి గంటకు బయటకు తీసుకు వచ్చారు. మృతుడి ఉత్తర ప్రదేశ్‌కు చెందిన మనోజ్ కుమార్‌గా గుర్తించారు. టెన్నల్‌లో ఏఈగా డ్యూటీ చేస్తూ ప్రమాదంలో చిక్కుకున్నారు.

-మిగతా2లో

## వర్షాకాలం సమస్యలపై హైడ్రా సమీక్ష

- సమన్వయంతో సమస్యలకు పరిష్కారం
- హైడ్రా జీహెచ్ ఎంసీ కమిషనర్ల సమావేశం
- కమిటీలు వేసి ఇబ్బందులను అధిగమించేందుకు చర్యలు
- అగ్ని ప్రమాదాల నివారణ చర్యలపై ఇరు విభాగాలు సమీక్ష

అక్షర విజేత, హైదరాబాద్:

వరద ముప్పుతో పాటు.. అగ్ని ప్రమాదాలకు ఆస్కారం లేకుండా తీసుకోవాల్సిన చర్యలపై హైడ్రా - జీహెచ్ ఎంసీ కమిషనర్లు ఏవీ రంగనాథ్ , కె. ఇలంబర్తి మంగళవారం జీహెచ్ ఎంసీ కార్యాలయంలో అధికారులతో సమీక్షించారు. అగ్ని ప్రమాదాల నివారణకు ఫైర్ డిపార్టుమెంట్‌తో పాటు.. హైడ్రా, జీహెచ్ ఎంసీ విభాగాలతో కలసి ఒక కమిటీని ఏర్పాటు చేయాలని ఇరువురు కమిషనర్లు నిర్ణయించారు.

-మిగతా2లో



## విజేత కథనానికి కదిలిన అధికార యంత్రాంగం

- అలీమియా కుంట కాల్వను ధ్వంసం చేస్తున్న రియాక్టర్‌లపై చర్యలు సుకోవాలి అనే కథనానికి విశేష స్పందన.
- అలీమియా కాల్వను సందర్శించిన ఇరిగేషన్, సర్వేయింగ్ అధికారులు.

వివరాలు 2లో..

అక్షర విజేత ఎఫెక్ట్

## వార్షిక పరీక్షలకు సిద్ధం కావాలి..

**కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ...**
**మధ్యాహ్న భోజనం తయారీ విధానం పరిశీలన...**
**పీహెచ్సీ, పశువైద్య కేంద్రం, జడ్పీ హై స్కూల్, అంగన్వాడి కేంద్రాల్లో ఆకస్మిక తనిఖీ.**



## తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం



అక్షర విజేత, హైదరాబాద్:

ట్యాంక్‌బండ్ పీపుల్స్ ప్లాజాలో నెలకొల్పిన నీరా కేఫ్ విషయంలో తెలంగాణ ప్రభుత్వం తాజాగా కీలక నిర్ణయం తీసుకుంది. నీరా కేఫ్‌ను కల్లుగీత పారిశ్రామిక కార్పొరేషన్‌కు అప్పగిస్తూ జీఓ జారీ చేసింది.

-మిగతా2లో

# ఎస్ఎల్‌బీసీ సొరంగంలో మరో మృతదేహం వెలికితీత

**మృతదేహం గుర్తించిందిలా**


సహాయక చర్యలు కొనసాగిస్తున్న రెస్క్యూ బృందానికి టీబీఎం శిథిలాల కింద దుర్వాసన రావడంతో తవ్వకాలు చేపట్టారు. మినీ హిటాచి తో తవ్వకాలు చేపడుతుండగా ఆనవాళ్లు గుర్తించారు. దీంతో లోకో ట్రైన్‌లో అధికారులు లోపలకు వెళ్లారు. పూర్తి స్థాయిలో తవ్వకాలు చేపట్టాలని సూచించారు. టీబీఎం శిథిలాలను గ్యాస్ కట్టర్లతో తొలగించి దుర్వాసన రావడంతో స్ప్రే బాటిల్స్ ద్వారా ఉపశమనం పొందుతూ సహాయక చర్యలు కొనసాగించారు. టన్నెల్‌లో ఫ్రంట్ లైన్ నుంచి 30 మీటర్ల దూరంలో గుర్తించారు. శవ పంచనామా అనంతరం పోస్టుమార్టం నిమిత్తం నాగర్ కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

**పురోగతి సాధించిన రెస్క్యూ**

ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లోని నెలరోజులుగా చేపట్టిన రెస్క్యూ ఆపరేషన్ లో పురోగతి కనిపించింది. నాగర్ కర్నూలు జిల్లా అమ్రాబాద్ మండలం దోమల పెంట గ్రామ సమీపంలోని ఎస్ఎల్బీసీ టెన్నెల్లో ఫిబ్రవరి 22న జరిగిన 14 కిలోమీటర్ వద్ద చోటుచేసుకున్న ప్రమాద ఘటనలో ఎనిమిది మంది ఆచూకీ తెలియరాలేదు. ఈ క్రమంలో రెస్క్యూ ఆపరేషన్ చేయగా, ఈ నెల 9న టీబీఎం ఆపరేటర్ గురుప్రీత్‌సింగ్ మృతదేహం లభించింది. ఆ తర్వాత మిగిలిన ఏడు గురు ఆచూకీ కోసం సహాయక చర్యలు వేగవంతంగా చేపట్టారు. 32వ రోజు సహాయక చర్యలు కొనసాగుతున్న వేళ టన్నెల్ లో మరో మృతదేహం ఉన్నట్లు సిబ్బంది గుర్తించారు. కన్వేయర్ బెల్ట్ కి 50 మీటర్ల దూరంలో రెస్క్యూ సిబ్బంది మరో మృతదేహాన్ని గుర్తించారు. హిటాచీతో మట్టి, నీరు తవ్వుతుండగా డెడ్ బాడీ కనిపించింది. మృతదేహాన్ని వెలికితీసేందుకు రెస్క్యూ సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారు.

**ప్రత్యేక అధికారి ఆధ్వర్యంలో రెస్క్యూ ఆపరేషన్**

సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఐఏఎస్ అధికారి శివశంకర్ లోతేటిను ప్రత్యేకాధికారిగా సీఎస్ శాంతకుమారి నియమంచారు. శివశంకర్ ఆధ్వర్యంలో 32 వ రోజు సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ఈ సహాయక చర్యల్లో దాదాపు 25 బృందాలుగా 700 మంది రెస్క్యూ సిబ్బంది పాల్గొన్నారు. టన్నెల్ లో ఇప్పటివరకు ఇద్దరి మృతదేహాలు లభ్యమయ్యాయి. మరో ఆరుగురి కోసం సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.



**త్వరలో రెండు మృతదేహాలు గుర్తించే అవకాశం**

టన్నెల్ లో నెల 9వ తేదీన గురుప్రీత్ సింగ్ మృతదేహం లభ్యం కావడం తో రిస్క్ బృందాలు పురోగతిని సాధించాయి. 32 రోజుల అనంతరం మరో మృతదేహం లభించింది. సహాయక చర్యలు కొనసాగిస్తున్న ప్రదేశం లోనే మరో రెండు మృతదేహాలు లభ్యమయ్యే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది. మరో రెండు మూడు రోజుల్లో తవ్వకాలు చేపట్టి బయటకు తీసుకొచ్చే అవకాశం ఉంది.

## మంత్రి వర్గ విస్తరణకు గ్రీన్ సిగ్నల్

రెడ్డి సామాజిక వర్గంలో రాజగోపాల్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, మల్‌రెడ్డి రంగారెడ్డిలో ఒకరికి మంత్రివర్గంలో చోటు దక్కే అవకాశం ఉంది. ఎస్సీలో చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామికి బీసీ సామాజిక వర్గంలో ఆది శ్రీనివాస్, శ్రీహరి ముదిరాజ్‌లకు చోటు దక్కే అవకాశం ఉందని సమాచారం. ఒక వేళ మరో స్థానం భర్తీ చేయాలనుకుంటే మైనారిటీ వర్గానికి చెందిన ఎమ్మెల్సీ అమీర్ అలీఖాన్‌కు చోటు దక్కే అవకాశం ఉంది.. అప్పుడు ఆది శ్రీనివాస్, వాకిటి శ్రీహరిలో ఒకరికే అవకాశం దక్కవచ్చు.. భవిష్యత్ లో మరో ఇద్దరితో మంత్రి వర్గాన్ని విస్తరించనున్నారు.

## నా వ్యాఖ్యలు విత్ డ్రా చేసుకుంట

స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. ఇవాళ సభ ప్రారంభమైన తర్వాత ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ స్పీకర్ వ్యాఖ్యలు నాకు బాధకలిగించాయని ఆవేదన వ్యక్తం చేశారు. తాను ఎక్కడా పరిధి దాటి మాట్లాడలేదని అయినా తన పట్ల స్పీకర్ అలా మాట్లాడటం చాలా బాధేసిందన్నారు. నా విషయంలో మీరు చేసిన వ్యాఖ్యలు మీకు సబబు అనిపిస్తే రికార్డులో ఉంచండి లేదా వాటిని రికార్డుల నుంచి తొలగించాలని కోరారు. అనంతరం స్పందించిన స్పీకం సునీతా లక్ష్మారెడ్డి అంటే నాకు ఎనలేని గౌరవం ఉందని, నాకు 8 మంది సోదరీమణులు ఉన్నారు. మహిళలను నేను ఎక్కువగా గౌరవిస్తానన్నారు. ఈ చైర్ నుంచి నేను మిమ్మల్ని అన్నాననుకోవడం చాలా పొరపాటు. మీరు మాట్లాడుతున్న సమయంలో ఇరు వైపుల నుంచి వచ్చిన రన్నింగ్ కామెంటరీ కారణంగా ఆ వ్యాఖ్యలు చేశాను తప్ప అవి మిమ్మల్ని ఉద్దేశించి కావు అని స్పీకర్ తెలిపారు. ఒకవేళ నేను చేసిన వ్యాఖ్యలు మీ మనసును కష్టపెట్టి ఉంటే ఆ వ్యాఖ్యలను వాటిని విత్ డ్రా చేసుకుంటున్నానని అన్నారు.

## వర్షాకాలం సమస్యలపై హైడ్రా సమీక్ష

అలాగే వర్షాకాలంలో వరద ముప్పు నివారణతో పాటు ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చూడడానికి ట్రాఫిక్, హైడ్రా, జీహెచ్ ఎంసీ అధికారులతో కమిటీలు ప్రాంతాలవారీ వేయాలన్నారు. ఈ రెండు కమిటీలు ఎప్పటికప్పుడు సమావేశమై.. సమన్వయంతో సమస్యలు ఉత్పన్నం కాకుండా చూడాలని సూచించారు. అగ్ని ప్రమాదాలు ఏ ప్రాంతంలో ఎక్కువ జరుగుతున్నాయి, ఎందుకు జరుగుతున్నాయనే విషయాన్ని మనం తెలుసుకోవడమే కాకుండా.. ఆయా ప్రాంతాల్లో కూడా అవగాహన కల్పించాల్సినవసరం ఉందని భావించారు. ప్రమాదాలు ఎక్కువ జరుగుతున్న ప్రాంతం నుంచే తనిఖీలు ప్రారంభించి.. వారిని అప్రమత్తం చేయాలని నిర్ణయించారు. నిబంధనలు ఏం చెబుతున్నాయి.. వాటిని నివాసితులు, వాణిజ్య సముదాయాల యజమానులు పాటిస్తున్నారా.. అనేది తరచూ తనఖీలు చేయాల్సినవసరాన్ని గుర్తుచేశారు. నగరంలో వరద ముప్పు ఉన్న 141 ప్రాంతాలను ఇప్పటికే గుర్తించిన అధికారులు.. అక్కడ పరిస్థితి ఎలా ఉంది.. వరద నివారణకు తీసుకున్న చర్యలపై ఇరువురు కమిషనర్లు సమీక్షించారు. అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుని నాలాల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించడం.. కల్వర్టులు, నాలాలు, క్యాచ్‌మెంట్ ప్రాంతాల్లో వరద నీరు సాఫీగా సాగేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. క్యాచ్‌మెంట్ ప్రాంతాలను గుర్తించి.. వరద నీరు దగ్గర్లో చెరువుకు చేరేలా చూడాలని సూచించారు. జోనల్ స్థాయి కమిటీలు అక్కడి సమస్యకు సమాధానం చెప్పేలా ఉండాలని భావించారు. సమస్యపై పూర్తి అవగాహన ఉంటే.. పరిష్కారానికి చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందన్నారు. ఎక్కడికక్కడ జవాబుదారి వ్యవస్థను రూపొందించినప్పుడే వరద ముప్పుతో పాటు.. అగ్ని ప్రమాదాలను నివారించగలమన్నారు.

## తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం..

ప్రభుత్వం ఎక్సైజ్, పర్యాటక శాఖలతో సంప్రదింపులు జరిపిన తర్వాత నీరా కేఫ్‌ను పర్యాటక శాఖ నుంచి రాష్ట్ర కల్లుగీత పారిశ్రామిక కార్పొరేషన్‌కు బదిలీ చేసింది. దీంతో ఈ నిర్ణయం తీసుకున్న సీఎం రేవంత్ రెడ్డికి, మంత్రి పొన్నం ప్రభాకర్ కు ఎమ్మెల్సీ, టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, టీపీసీసీ కల్లుగీత విభాగం అధ్యక్షుడు నాగరాజు గౌడ్ ధన్యవాదాలు తెలిపారు. ఇదిలాఉంటే%ొ% సుమారు రూ. 12 కోట్ల వ్యయంతో అత్యాధునిక వసతులతో నీరా కేఫ్‌ను కేసీఆర్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఈత మొద్దులు, తాటిమొద్దులపై కూర్చోడానికి వీలుగా సీట్లను డిజైన్ చేశారు. వాటిపై కూర్చుని ముచ్చట్లు చెప్పుకుంటూ నీరా తాగడానికి ఇక్కడికి జనాలు వస్తుంటారు. ఇక్కడి ఫుడ్ స్టాల్‌లో తెలంగాణ వంటకాలను సైతం వడ్డిస్తారు. గీతకార్మికుల అస్తిత్వానికి ప్రతీకగా ఈ నీరాకేఫ్ ఉంది. ఇతర పానీయాలతో పోల్చితే నీరా ఆరోగ్యానికి ఎంతో మంచిదనేది వైద్య నిపుణుల మాట.

## వార్షిక పరీక్షలకు సిద్ధం కావాలి..

**అక్షర విజేత, వేములవాడ / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :**



విద్యార్థులు వార్షిక పరీక్షలకు సిద్ధం కావాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పిలుపునిచ్చారు. వేములవాడ రూరల్ మండలం హన్మాజిపేట లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మంగళవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనం తయారీ విధానం, స్టోర్ రూం, తరగతి గదులను పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడుతూ పరీక్షలకు సన్నద్ధం కావాలని విద్యార్థులకు సూచించారు. వచ్చే సంవత్సరం అడ్మిషన్లు పెంచాలని ఆదేశించారు. అనంతరం హన్మాజిపేటలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. సిబ్బంది, ఆరోగ్య కేంద్రానికి వచ్చే పేషెంట్ల వివరాలు ఆరా తీశారు. అటెండెన్స్ రిజిస్టర్, ఆరోగ్య కేంద్రంలోని అన్ని విభాగాలను పరిశీలించారు. ఆరోగ్య కేంద్రానికి వచ్చే పేషెంట్లకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. అలాగే ప్రాథమిక పశువైద్య కేంద్రాన్ని తనిఖీ చేసి, అందుబాటులో ఉన్న వ్యాక్సిన్ల వివరాలు ఆరా తీశారు. కృత్రిమ గర్భధారణ నెలకు ఎన్ని అవుతున్నాయని అడిగి తెలుసుకున్నారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే జిల్లా యంత్రాంగానికి తెలియజేయాలని సూచించారు. అక్కడి నుంచి నేరుగా లింగంపల్లి గ్రామంలో అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఎంత మంది పిల్లలు వస్తున్నారు? కేంద్రం పరిధిలో ఎంత మంది గర్భిణులు, బాలింతలు ఉన్నారో ఆరా తీశారు. పిల్లల బరువు, ఎత్తు వివరాలకు సంబంధించిన రిజిస్టర్ ను పరిశీలించిన కలెక్టర్ నాణ్యమైన పోష్టికాహారం అందజేయాలని సూచించారు. ఈ తనిఖీలో వైద్యులు, సిబ్బంది, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యానికి గ్యారెంటీ లేని ప్రభుత్వ పాలన

అలాంటి యూనివర్సిటీలో రాజ్యాంగం కల్పించిన ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తూ, వర్సిటీ స్వతంత్రతను దెబ్బతీసే విధంగా ఆంక్షలు విధిస్తూ సర్క్యులర్ విడుదల చేయడం శోచనీయం. గత సర్కార్ పాలనలో నిర్బంధం, నియంతృత్వం పెరిగిందని,ప్రజాస్వామ్యం అపహాస్యం అయిం దని గగ్గోలు పెట్టి, తన ఎన్నికల ప్రసంగాల్లో, కార్యక్రమాల్లో ఆరుగ్యారంటీలిచ్చి ఏడో గ్యారంటీ గా ప్రజాస్వామాన్ని పునరుద్ధరి స్తామని చెప్పిన ముఖ్యమంత్రి ఏం చేస్తున్నారు? వర్సిటీలో ఆంక్షలు విధించడమేనా ఏడో గ్యారంటీ? ప్రజా పాలనలో విద్యార్థులున్నారా లేదంటే ప్రజా ప్రతినిధులే చెలామణి అవుతున్నారా? స్పష్టత ఇవ్వాల్సిన బాధ్యత సర్కార్‌దే.

ధర్నాలు, ఆందోళనలు, నినాదాలు నిషేదించడం అనేది రాజ్యాంగ వ్యతిరేకం. తమ నిరసన ప్రకటించడానికి ప్రజలు, విద్యార్థులు, ధర్నాలు, ఆందోళనలు, సభలు, సమావేశాలు, ర్యాలీలు జరుపుకునే హక్కులను రాజ్యాంగం ఆర్టికల్ 19(1) ద్వారా కల్పించింది. కానీ రాజ్యాంగ హక్కుకు భిన్నంగా ఉస్మానియా యూనివర్సిటీ అధికారులు వ్యవరిస్తున్నారు. 1969 తొలి తెలంగాణ ఉద్యమం,2009లో మలి తెలంగాణ ఉద్యమ సమయంలో కూడా ఇలాంటి సర్క్యులర్ విడుదల చేయలేదు. నాడు ముండ్లకంచెలు, గేట్లు బంద్, బారికేడ్లు పెట్టారే తప్ప ఏనాడూ ప్రజాస్వామిక హక్కులను కాలరాసింది లేదు. ఇన్ని ఆంక్షలు పెట్టిన అధికారులు ఈ ప్రభుత్వానికి తెలియకుండా సర్క్యులర్ ఇచ్చిందా? ఇదే విషయమై అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకులు అడిగితే కూడా కనీస స్పందనలేదు. రాజ్యాంగ హక్కులు హరించే కాంగ్రెస్ ప్రభుత్వానికి రాజ్యాంగ హక్కులు తెలియవా? తమ అధి నాయకుడు రాహూల్ గాంధీ రాజ్యాంగం పట్టుకుని మరి రాజ్యాంగం కాపాడాలని అడుగుతుంటే ఇక్కడ మాత్రం హక్కులను అడగొద్దంటూ ఆంక్షలు విధించడం ఎంతవరకు సమంజసం? సెంట్రల్ యూనివర్సిటీల్లో కనీసం విద్యార్థి సమస్యలు పరిష్కారానికి విద్యార్థి సంఘాలు గుర్తింపు ఎన్నికలు ఉంటాయి. మరి రాష్ట్ర యూనివర్సిటీల్లో ఇలాంటి ఎన్నికలు లేవు. సమస్యలు పరిష్కారం కోసం ఎవరిని అడగాలి, ఎవరు ఆందోళన చేయకుండా ఎవరు స్పందించి పరిష్కారం చేస్తారు? ఇవి ప్రభుత్వానికి, అధికారులకు తెలియదా? ఇప్పుడిప్పుడే ఉన్నత విద్యలోకి అణగారిన వర్గాలు ప్రధానంగా ఎస్సీ, బీసీ,ఎస్టీ, మైనార్టీ విద్యార్థులు వస్తున్నారు. వీరంతా సమస్యలతోనే సహవాసం చేస్తున్నారు. ఈ విద్యార్థులు అభివృద్ధి కోసం బడ్జెట్‌లో ఎన్ని నిధులిస్తున్నారు. ఈ వర్గాల విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలేమిటి? నిధులివ్వకుండా, సరైన సౌకర్యాలు కల్పించకుండా, లైబ్రరీ సౌకర్యాలు ఇవ్వకుండా,మెస్ ఆధునికీకరణ చేయకుండా, నిర్లక్ష్యం చేస్తూ వచ్చారు. ప్రయివేటు విద్యాసంస్థల మాదిరిగా రెగ్యూలర్ కోర్సులను సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సుల పేరుతో భారీగా ఫీజులు పెంచి, కోర్సులు ఎత్తివేశారు, అనేక సంవత్సరాల నుండి అధ్యాపకులను నియమించకుండా ,నాన్ టీచింగ్ స్టాఫ్ నియమించకుండా చదువులు నష్టం చేశారు. ఈ చర్యలు ద్వారా కింది వర్గాలకు ఉన్నత విద్య అందకుండా చేసి ఆంక్షలు పేర దూరం చేసే కుట్రలు చేస్తున్నారు. వర్సిటీలో చదువుకునే పరిస్థితి లేకుండా చేస్తే ప్రశ్నించకుండా, పోరాడకుండా ఎలా ఉంటారు? హాస్టల్‌లో తాగునీరు లేదు, నాణ్యమైన భోజనం లేదు. ఈ విషయమై అనేక సందర్భాల్లో అమ్మాయిలే రాస్తారోకో చేశారు. మరి పరిష్కారం చేశారా? హాస్టల్స్‌లో పెచ్చులూడి విద్యా ర్థులు గాయాల పాలైతే ఏ అధికారి పట్టించుకోలేదు. మరి పేద వర్గాల నుండి వచ్చిన విద్యార్థులు సక్రమంగా చదువుకోవాలంటే ఆటంకాలు తొలగాలి కదా? అలాంటప్పుడు సమస్యల గురించి ప్రశ్నించవద్దా? అడగవద్దా? అడిగితే యూనివర్సిటీ నిర్వహణకు ఆటంకం కలిగించి నట్లా? మరి వీటిని అడిగేది విద్యార్థులే కదా! నాటి ప్రతిపక్ష నాయకుడిగా యూనివర్సిటీకి వచ్చిన రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఈ సమస్యలను పరిష్కరించడానికి ఎందుకు రాష్ట్ర బడ్జెట్‌లో నిధులివ్వలేదు? ఎందుకు ఖాళీగా ఉన్న ప్రొఫెసర్ పోస్టులు భర్తీ చేయటం లేదు. ఎందుకు స్కాలర్షిప్స్ ఇవ్వటం లేదు? వీటికి సమాధానం చెప్పకుండా సర్క్యులర్‌ను అడ్డుపెట్టుకుని ఆంక్షలు విధించడం భయపెట్టడానికా? లేదంటే విద్యార్థుల గొంతు నొక్కడానికా? ఈ సర్క్యులర్‌ను చూస్తే నిజంగానే విద్యార్థుల గళాన్ని అణిచేసే ప్రయత్నం చేస్తున్నట్టు అర్థమవుతున్నది.

యూనివర్సిటీలో సర్క్యులర్‌ను వ్యతిరేకిస్తూ ఆందోళన చేస్తున్న విద్యార్థులను పోలీసులతో నిర్బంధాన్ని ప్రయోగించి, బలప్రయోగం ద్వారా అక్రమ అరెస్టులు చేస్తున్నారు. ఎందుకు ఇంత రాద్ధాంతం చేస్తున్నారంటే ఈ సర్కార్ అసలు లక్ష్యం ప్రభుత్వ ఉన్నత విద్యను ప్రయివేటుపరం చేయడం. అందుకే ఇలాంటి విధానాలను అవలంభిస్తున్నది. ఉస్మానియానే కాదు ఈమధ్య కాలంలో నిజామాబాద్ తెలంగాణ యూనివర్శిటీ పేరు మార్చాలని ప్రతిపాదన పెట్టింది. కార్పొరేట్ శక్తుల నుండి నిధులను తీసుకుని మార్కెట్ అవసరాల కోసం స్కిల్ యూనివర్సిటీ తీసు కొచ్చింది.. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ చెందిన భూములను నాలుగు వందల ఎకరాలు కార్పోరేట్ శక్తులకు విక్రయించాలని నిర్ణయాలు చేసింది. ఇవన్నీ చూస్తే విద్యారంగాన్ని ఏం చేయాలనుకుంటున్నది సర్కార్? ఇప్పటికైనా ఉస్మానియా ఇచ్చిన సర్క్యులర్‌ని వెనక్కి తీసుకుని ఇచ్చిన ప్రజాస్వామ్య పునరుదద్ధరణ హామీని నిలబెట్టుకోవాలి. లేదంటే విద్యార్థుల నుంచి ప్రతిఘటన తప్పదు.

# విజేత కథనానికి కదిలిన అధికార యంత్రాంగం

**అలీమియా కుంట కాల్వను ధ్వంసం చేస్తున్న రియాక్టర్ లపై చర్యలు తీసుకోవాలి అనే కథనానికి విశేష స్పందన.**
**అలీమియా కాల్వను సందర్శించిన ఇరిగేషన్, సర్వేయింగ్ అధికారులు.**





అక్షర విజేత
25 Mar 2025 - Page 4
https://epaper.aksharavijetha.com/clip/38044

అలీమియా కుంట కాలువలను ధ్వంసం చేస్తున్న రియాల్టర్ల పై చర్యలు తీసుకోవాలి.

-పురాతన కాలువను పూర్చి ప్లాట్లు మారుస్తున్న పట్టించుకోని ఇరిగేషన్ అధికారులు.

అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-

**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-**

విజేత కథనానికి కదిలిన అధికార యంత్రాంగం అలీమియా కుంట కాలువను సందర్శించి సర్వే నిర్వహించారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపల్ పరిధిలోని ఆలీమియా కుంట కాల్వల కబ్జా పై రైతులు ఆవేదనలు వ్యక్తం చేస్తూ స్థానిక నాయకులతో పాటు పలువురు అధికారులకు వినతి పత్రాలు అందజేయడం జరిగింది. విజేత పత్రిక ఈ విషయంపై ప్రత్యేక కథనాన్ని ప్రచురించడం జరిగింది. ఈ విషయంపై స్పందించిన ఇరిగేషన్ అధికారులు, సర్వేయింగ్ అధికారులు వచ్చి మంగళవారం సందర్శించడం జరిగింది. ఇరిగేషన్ వర్కింగ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, మండల సర్వే కృష్ణారెడ్డిలు ఆలీమియా కాల్వలను సందర్శించి ఇక్కడ కాలువ ఉన్నది నిజమేనని, విలేజ్ మ్యాప్ లో సర్వేనెంబర్. 23, 40 కాలువ ఉందని, పూర్తి సర్వే రిపోర్ట్ ను త్వరలోనే పై అధికారులకు పంపిస్తామని తదుపరి అధికారుల నిర్ణయం మేరకు తగిన చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.



# ప్రభుత్వ భూమిపై కన్ను పడితే ఖతమే



- సుమారు 6 కోట్ల ప్రభుత్వ భూమి కబ్జా
- 30 గుంటల భూమిని కబ్జా చేసేందుకు విశ్వ ప్రయత్నం
- ప్రభుత్వ భూమిలో దర్జాగా ఫెన్సింగ్
- కబ్జా వెనకాల అధికార పార్టీకి చెందిన ప్రముఖ నాయకుడి హస్తం ఉన్నట్లు ప్రచారం

అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి

వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని ప్రభుత్వ భూమిపై కన్ను పడితే ఖతమే అన్నట్లు వ్యవహరిస్తున్నారు కొందరు అధికార పార్టీకి చెందిన నాయకులు. వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని వికారాబాద్ నుండి పరిగి వెళ్లే రోడ్డు పక్కనే ఉన్న సుమారు 6 కోట్ల ప్రభుత్వ భూమి కబ్జాకు గురైనట్లు తెలుస్తుంది. కొందరి అధికార పార్టీకి చెందిన బడానేతల అండదండలతో ప్రభుత్వ భూమి కబ్జాకు గురైనట్లు తెలుస్తుంది. వికారాబాద్ జిల్లా కలెక్టర్ సమీపంలోనే ప్రభుత్వ భూమి కబ్జాకు గురైన కానీ తమకు ఏమి తెలవదు అన్నట్లు జిల్లా ఉన్నతాధికారులు, రెవిన్యూ అధికారులు వ్యవహరిస్తున్నారని ప్రజలు అంటున్నారు. ఎన్నెపల్లి రెవెన్యూ పరిధిలో గల సర్వే నంబర్ 88 లో ఉన్న 30 గుంటల ప్రభుత్వ భూమి అధికార పార్టీకి చెందిన బడా నేత అండదండలతో కబ్జాకు గురైందని ప్రజలు అంటున్నారు. ఉన్నతాధికారులు, రెవెన్యూ అధికారులు వెంటనే స్పందించి కబ్జాకు గురైన ప్రభుత్వ భూమిని బడా నేత చర నుండి వినిపించి ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని ప్రజలు కోరుచున్నారు.

# న్యాయవాదులపై దాడులు జరగకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలి



**బార్ అసోసియేషన్ అధ్యక్షులు మడ్డి అశోక్ కుమార్**

అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి

న్యాయవాదులపై దాడులు జరగకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని బార్ అసోసియేషన్ అధ్యక్షులు మడ్డి అశోక్ కుమార్ అన్నారు.

ఓ న్యాయవాదిని అతి దారుణంగా హత్య చేసిన ఘటన ను నిరసిస్తూ వికారాబాద్ జిల్లా కోర్టు న్యాయవాద సంఘము అధ్యక్షులు అశోక్ కుమార్ అధ్వర్యంలో మంగళవారం సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొని దారుణాన్ని ఖండించారు. న్యాయవాదులు విధులను బహిష్కరించి పెద్ద ఎత్తున నిరసనలు చేశారు. ఈ సందర్భంగా అశోక్ కుమార్ మాట్లాడుతూ న్యాయవాదుల పై దాడులను అరికట్టేందుకు ప్రభుత్వాలు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని , కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు న్యాయవాదుల పరిరక్షణ కు పటిష్ట మైన చర్యలు తీసుకోవాలని అందులో భాగంగా న్యాయవాదుల కు రక్షణ కల్పించేలా ప్రత్యేక చట్టాలు తేవాలని వారు డిమాండ్ చేశారు.




# రాయికల్ పట్టణ మంచినీటి పథకానికి రూ.4. 97కోట్ల నిధులు

**-తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతో**
**" సమగ్ర రక్షిత నీటి సరఫరా పథకం"**
**ద్వారా జగిత్యాల నియోజకవర్గం కు 14 కోట్ల రూ.ల నిధులు**
**-శుద్ధ జలం అందించే ఉద్దేశంతోనే ఫిల్టర్ బెడ్ మరమ్మత్తులు-**
**-కరీంనగర్ పట్టభద్రుల శాసన మండలి సభ్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి**

అక్షర విజేత, రాయికల్:

రాయికల్ మండల ప్రజలతో పాటు జగిత్యాల్ నియోజకవర్గ వాసులకు శుద్ధ జలం అందించే ఉద్దేశంతో నే ఫిల్టర్ బెడ్ మరమ్మత్తులకు రాష్ట్ర ప్రభుత్వం ' జల కేంద్రాలకు'14 కోట్ల రూ:ల నిధులు మంజూరు చేశారని కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు మంగళవారం రాయికల్ పట్టణంలోని ఫ్లోర్ ఫ్లోరైడ్ రైతా రహిత మంచినీటి పథకం మరమ్మత్తుల పనులను ఇరిగేషన్ అధికారులు స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పరిశీలించారు అనంతరం రాయికల్ పట్టణంలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో ఎమ్మెల్సీ మాట్లాడుతూ గత ప్రభుత్వం తలపెట్టిన మిషన్ భగీరథ పథకం ద్వారా ఇంటింటికి నీటి సరఫరా చేస్తామని ప్రకటించినప్పటికీ నీరు పూర్తిస్థాయిలో అందలేదన్నారు డబ్బా గ్రామ వాగు నుంచి వచ్చే నీరు సుమారు 20 నుండి 40 కిలోమీటర్ల దూరం ఉండగా, 20 కిలోమీటర్ల పైగా నీటి సరఫరాతో క్లోరినేషన్ కోల్పోయి వచ్చిన నీరు శుద్ధ జలం ఎలా అవుతుందన్నారు జగిత్యాల నియోజకవర్గం పరిధిలోని రాయికల్ బీర్పూర్ జగిత్యాల మండలం పోలాసలో ఫ్లోరైడ్ రహిత మంచినీటి పథకం పునరుద్ధరణకు 'సమగ్ర రక్షిత నీటి సరఫరా పథకం' ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి 14 కోట్ల రూ:ల నిధులను మంజూరు చేశారని, అందులోనే భాగంగా రాయికల్ ఫిల్టర్ బెడ్ కు 4.97 కోట్ల రూ:ల నిధులతో మరమ్మత్తుల పనులు జరుగుతున్నాయన్నారు. గతంలో ఆలం క్లోరినేషన్ నీటి సరఫరా అమల్లో ఉండేదని ప్రస్తుతం ఫిల్టర్ షాన్, ఫిల్టర్ గ్యాస్ క్లోరినేషన్ పద్ధతిలో శుద్ధ జలాన్ని నెల రోజుల్లో అందించ ప్రణాళిక రూపొందించాలని అధికారులకు సూచించారు.రాయికల్ పట్టణంలోని 9,10,11 వార్డులలో నీటి కొరత తీర్చేందుకు పైపులైన్ లు, బూస్టర్ పంపు, ట్యాంకర్స్ , బోరుబావుల ద్వారా త్రాగునీటిసమస్య నుపరిష్కరించాలన్నారు. రాయికల్ మున్సిపల్ పరిధిలో 4 వాటర్ ట్యాంకులు ఉన్నాయని, ఫిల్టర్ బెడ్ నుండి వాటర్ ట్యాంకులకు నీరు చేరేందుకు కొత్త పైపులైన్ కనెక్షన్ చేపట్టాలన్నారు, సమయం వృధా కాకుండా పాత పైపులైన్ ద్వారా రా వాటర్ పంపి మరమ్మత్తులు చేపట్టాలని అధికారులకు సూచించారు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని 'అమృత్ పథకం' అమలుకు రాయికల్ పట్టణంలో స్థల సేకరణ చేపట్టాలని రాయికల్ మున్సిపల్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో నీటిపారుదలశాఖ డివిజనల్ ఇంజనీర్ జలంధర్ రెడ్డి, పంచాయతీరాజ్ ఏ.ఈ. సివి ప్రసాద్ ,దీపక్ ,చంద్రకాంత్



రాయికల్ మున్సిపల్ కమిషనర్ మనోహర్ గౌడ్, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు రాజారెడ్డి, మహిపాల్ రెడ్డి, మహేందర్ గౌడ్, భూమారెడ్డి, నరసయ్య, దివాకర్, రమేష్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ పై నిరాధార ఆరోపణలు చేసిన బండి సంజయ్ పై చర్యలు తీసుకోవాలి

బిఆర్ఎస్ పార్టీ ధారూర్ మండల అధ్యక్షుడు పట్లోళ్ల శ్రీకాంత్ రెడ్డి




అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర సాధకుడు అయినా కెసిఆర్ పై నిరాధార ఆరోపణలు చేసిన బండి సంజయ్ పై చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్ పార్టీ ధారూర్ మండల అధ్యక్షుడు పట్టోళ్ల శ్రీకాంత్ రెడ్డి అన్నారు. మంగళవారం పార్టీ అధిష్టానం ఆదేశాల ప్రకారం బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి పట్టాల శ్రీకాంత్ రెడ్డి ధారూర్ పోలీస్ స్టేషన్లో బండి సంజయ్ పై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమకారుడు, తెలంగాణ రాష్ట్ర సాధకుడు అయినా కెసిఆర్ పై బండి సంజయ్ నిరాధారమైన ఆరోపణలు చేయడం సరికాదని, ఆయనను వెంటనే అరెస్టు చేసి జైల్లో పెట్టాలని అన్నారు. కెసిఆర్ పై ఎవరైనా ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ఊరుకునే ప్రసక్తే లేదని ఘాటుగా స్పందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కొస్నం వేణుగోపాల్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాములు, భీమ్ సేన్ సారీ, రహిమతుల్లా ఖాన్, అనిల్, మహేష్, విజయ్ కుమార్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బూరుగుపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు గా బందెల కనకయ్య నియామకం

**నియామక పత్రాన్ని అందచేసిన సిద్దిపేట**
**నియోజకవర్గ ఇంచార్జి పూజల హరికృష్ణ**
**పార్టీ బలోపేతం కు కృషి చేయాలని కోరిన సిద్దిపేట**
**నియోజకవర్గ ఇంచార్జి పూజల హరి కృష్**



అక్షర విజేత సిద్ధిపేట

మంగళవారం రోజు సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయం లో సిద్దిపేట నియోజ కవర్గ ఇంచార్జి పూజల హరికృష్ణ చేతుల మీదుగా సిద్దిపేట అర్బన్ మండలం బూరుగుపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గా బందెల కనకయ్య కి నియామక పత్రాన్ని అందచేయడం జరిగింది. ఈ సందర్భంగానియోజకవర్గ ఇంచార్జి పూజల హరికృష్ణ మాట్లాడుతూ పార్టీ బలోపేతం కు కృషి చేయాలనీ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాల గురించి ఆరు గ్యారంటీ ల గురించి ప్రజల కు వివరించాలని కోరారు,ఈ కార్యక్రమం లో సిద్దిపేట అర్బన్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొలిమి బిక్షపతి, డీసీసీ మహిళా అధ్యక్షులు ముద్దం లక్ష్మి, బూరుగుపల్లి గ్రామ నాయకులు బోదాసు యాదగిరి, బోదాసు సందీప్, బాలయ్య,మహిళా నాయకులు,ఉప్పెరెట్ల సంతోష, మంద వనజ, రజని, సన,తదితరులు పాల్గొన్నారు,

## ఇందిరమ్మ ఇళ్లకు మార్కింగ్



అక్షరవిజేత మామడ:

మండలంలోని వాస్థాపూర్ గ్రామంలో తొంభై అయిదు మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయి. కాగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మంగళవారం అయిదు ఇంది రమ్మ ఇళ్లకు మార్కింగ్ ఇచ్చారు.ఈ సందర్భంగా ఎంపీడీవో సుశీల్ రెడ్డి, హౌసింగ్ ఏఈ షరీ ఫ్ మాట్లాడుతూ ఇళ్లు నిర్మించుకునే లబ్ధిదారులకు ప్రభుత్వం నుంచి దశల వారీగా నిధులు మంజూరవుతాయని తెలిపారు.ఇందులో పంచాయతీ కార్యదర్శి వి.మురళి,సిబ్బంది ఉన్నారు.

## సంగ్యా తాండ పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

అక్షరవిజేత,పాపన్నపేట



మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల సంగ్యా తాండ లో మంగళవారం స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు గా కె దీప్తి, ఎంఈఓ గా కె మనోజ్ కుమార్, ఉపాధ్యాయులు గా విద్యార్థులు వ్యవహరించి, విద్యార్థులకు బోధన చేశారు. విదులను నిర్వహించిన వీరి పనితీరును పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ప్రతిభ, టీచర్ రాజు లు పరిశీలించి, ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిని అభినందించారు.

## ఇసుక టిప్పర్ పట్టివేత



అక్షర విజేత కృష్ణ

కృష్ణ మండలకేంద్రంలోని అర్ధం రాత్రి హెడ్ కానిస్టేబుల్ విధులు నిర్వహిస్తున్న యాదగిరి మరియు స్టాప్ నైట్ పెట్రోలింగ్ చేయుచుండగా అర్ధరాత్రి సమయంలో ముడుమాల్ నుండి కర్ణాటక సైదాపూర్ వైపు ఒక టిప్పర్ నెంబర్ %ఖూ33దీు%7677 వెళుతుండగా అనుమానం వచ్చి ఆపి చూడగా ఆ టిప్పర్లో ఇసుక ఉన్నది అనుమతి పత్రాలు అడగగా ఎటువంటి అనుమతి పత్రాలు లేకుండా దొంగతనంగా తరలిస్తున్నారని తెలిసి అట్టి టిప్పరును పోలీస్ స్టేషన్కు తరలించి ఎఫ్ ఐ ఆర్ నమోదు చేసి విచారణ చేస్తున్నామని కృష్ణ ఎస్ఐ నవీద్ తెలిపారు

## చిన్న గుండవెల్లి గ్రామంలో రెడ్డి కమ్యూనిటీ హాల్ మరమ్మత్తు పనులకు శంకుస్థాపన చేసిన సిద్దిపేట నియోజకవర్గ ఇంచార్జి పూజల హరికృష్ణ





అక్షర విజేత సిద్ధిపేట

మంగళవారం రోజు సిద్దిపేట రూరల్ మండలం చిన్న గుండ వెల్లి గ్రామం లో రెడ్డి కమ్యూనిటీ హాల్ 10 లక్షల ఎస్ డీ ఎఫ్ నిధులతో మారమ్మత్తు పనులు వాటి నిర్మాణం కు భూమి పూజ చేసి శంకుస్థాపన చేసిన సిద్దిపేట నియోజకవర్గ ఇంచార్జి పూజల హరి కృష్ణ . ఈ సందర్భంగా హరి కృష్ణ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల వారికి ప్రాధాన్యత ఇస్తుందని వారి అభివృద్ధి కి కృషి చేస్తుందని తెలిపారు నాయకులు ఈ కార్యక్రమం లో ,రెడ్డి కమ్యూనిటీ సంఘ సభ్యులు. పటేల్ రెడ్డి,రాజిరెడ్డి, నరసింహారెడ్డి, రాజిరెడ్డి, దుర్గారెడ్డి, లక్ష్మారెడ్డి, మైపాల్ రెడ్డి, పోలీస్ జనార్దన్ రెడ్డి, పద్మ రెడ్డి,మాధవరెడ్డి, వెంకట్ రెడ్డి,ఎల్లారెడ్డి,రాంరెడ్డి కరుణాకర్ రెడ్డి,మహేందర్ రెడ్డి కనక రెడ్డి నితీష్ రెడ్డి శేఖర్ రెడ్డి సుధాకర్ రెడ్డి రామ్ రెడ్డి రాములు రామచంద్రం బాబేష్ కుమార్ వెంకట్ రమేష్ యాదగిరి నరహరి శివకుమార్ శ్రీనివాస్ రెడ్డి మల్లారెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఎల్లారెడ్డి రాజిరెడ్డి మరియు రెడ్డి,సంగం సభ్యులందరూ పాల్గొన్నారు.

## మల్లన్నస్వామి కళ్యాణోత్సవంలో బిజెపి జిల్లా అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్ గౌడ్



అక్షరవిజేత,పాపన్నపేట

పాపన్నపేట మండలం తమ్మాయిపల్లి గ్రామంలో మల్లన్న స్వామి దేవాలయ వార్షికోత్సవ కార్యక్రమంలో నిర్వహించిన మల్లన్న స్వామి కళ్యాణ మహోత్సవానికి భారతీయ జనతా పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్ గౌడ్, మాజీ అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు బైండ్ల సత్యనారాయణ,ఓబిసి జిల్లా అధ్యక్షులు గడ్డం కాశినాథ్, జిల్లా జనరల్ సెక్రెటరీ యంఎల్ఎన్ రెడ్డి, పాపన్నపేట మండల బిజెపి అధ్యక్షులు బీకొండ రాములు, మెదక్ పట్టణ అధ్యక్షులు నాయిని ప్రసాద్, రంజిత్ రెడ్డి, నాగేందర్ తో పాటు పాపన్నపేట మండలంలోని మండల నాయకులు పాల్గొన్నారు.

## నాలెడ్జ్ సెంటర్ ,కెరీర్ అండ్ గైడెన్స్ సెల్ ఆధ్వర్యంలో సివిల్ సర్వీసెస్‌పై అవగాహన సదస్సు






అక్షర విజేత సిద్ధిపేట

పట్టుదల, స్పష్టమైన లక్ష్యం, నిర్దిష్టమైన ప్రణాళికతో కృషి చేస్తే సివిల్ సర్వీసెస్ పరీక్షలు సులభంగా పాస్ కావచ్చు అని జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి పేర్కొన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల సిద్దిపేట లోని తెలంగాణ స్కిల్ %ద% నాలెడ్జ్ సెంటర్ మరియు కెరీర్ అండ్ గైడెన్స్ సెల్ ఆధ్వర్యంలో సివిల్ సర్వీసెస్ పై అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది.కార్యక్రమా నికి జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి ముఖ్య అతిథిగా పాల్గొని సివిల్ సర్వీస్ ప్రిలిమినరి పరీక్ష, మెయిన్స్ పరీక్షలలో ఉండే పేపర్లు మార్కుల విధానము, ఇంటర్వ్యూ కు ఎలా సిద్ధం అవ్వాలి,రిఫరెన్స్ పుస్తకాలుగా ఏమీ ఉపయోగపడతాయి, నోట్స్ తయారు చేసుకునే విధానం గురించి సుమారు రెండు గంటలపాటు సమగ్రంగా వివరించారు. పట్టుదల,స్పష్టమైన లక్ష్యం, నిర్దిష్టమైన ప్రణాళికతో కృషి చేస్తే సివిల్ సర్వీసెస్ పరీక్షలు సులభంగా పాస్ కావచ్చు అని అన్నారు. డిగ్రీ తర్వాత విద్యార్థులకు ఎలాంటి కెరీర్ ఎంచుకోవాలో కొంత గంధగోళంగా ఉంటదని ఇప్పుడే స్పష్టమైన ఆలోచనతో కెరీర్ ప్లాన్ చేసుకోవాలన్నారు. యూపిఎస్సి సివిల్ సర్వీస్ పరీక్షలకు కు సిద్ధం అవలేకునేవారు. ప్రిలిమ్స్, మెయిన్స్ మరియు ఇంటర్వ్యూ 3 స్టేజ్ లకు ప్రిపేర్ కావాలన్నారు. పరిక్షా విధానం పై పూర్తిగా అవగాహన తెచ్చుకో ప్రిపరేషన్ ప్రారంభించాలన్నారు. వీలైతే కోచింగ్ తీసుకోవడం లేకపోతె సొంతగా ప్రిపేర్ కావాలన్నారు. బట్టీ పద్దతిలో కాకుండా విషయ పరిజ్ఞానం పెంచుకొని దానిని పరీక్షలలో ఎలా రాయాలో ప్రాక్టీస్ చేయాలన్నారు. సబ్జెక్ట్ పరిజ్ఞానం, భాష పైన పట్టు తెచ్చుకుంటే తెలుగులో నైన మెయిన్స్ మరియు ఇంటర్వ్యూ లో రానించవచ్చని అన్నారు. ప్రతీ రోజు వార్త పత్రికలు చదువాలని, సోషల్ మీడియా కు దూరంగా ఉండాలని, తప్పులు లేకుండా అక్షరాలను స్పష్టంగా రాయడం ప్రాక్టీస్ చెయ్యాలని, ఇప్పటికే విజయం సాధించిన వారి సక్సెస్ స్టోరీస్ చదువాలని, ప్రామాణిక పుస్తకాలను చదువాలని అన్నారు. స్వయంగా తాను సివిల్స్ పరీక్షకు ఎలా ప్రిపేరై మొదటిసారే ఎలా విజయం సాధించింది. విద్యార్థులను ఆకట్టుకునేలా వివరించి వారిలో స్ఫూర్తిని నింపారు. అలాగే డిగ్రీ కాలేజ్ విద్యార్థుల కొరకు సివిల్ సర్వీస్ ప్రిపేర్ అవడానికి అవసరమైన బుక్స్ ను అందిస్తానని తెలిపారు. అనంతరం విద్యార్థులు అడిగిన సందేహాలను నివృత్తి చేశారు. డిగ్రీ విద్యార్థుల కోసం అమూల్యమైన సమయాన్ని కేటాయించి సివిల్ సర్వీసెస్ పై అవగాహన కల్పించినందుకు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి.సునీత మరియు అధ్యాపకులు జిల్లా కలెక్టర్ ను శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో కెరీర్ అండ్ గైడెన్స్ సెల్ మరియు టీ.ఎస్.కే.సి కోఆర్డినేటర్ డాక్టర్ జె.ఉమామహేశ్వరి, కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పి.అయోధ్య రెడ్డి, డాక్టర్ గోపాల సుదర్శనం, డాక్టర్ సి.హెచ్ మధుసూదన్, పరిపాలన అధికారి సులేమాన్, పిట్ల దాసు, డా.లీలావతి, మహేష్ తో పాటు అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన మ్యాకల కనకయ్య ముదిరాజ్



అక్షర విజేత గజ్వేల్:

సిద్దిపేట జిల్లా మర్క్యూక్ మండలం పాములపర్తి గ్రామనికి చెందిన కుమ్మరి బలనర్సు వయస్సు 45 గత వారం రోజుల క్రితం అనారోగ్యం తో మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న మర్క్యూక్ మండల్ బి సి సెల్ అధ్యక్షుడు సిద్దిపేట్ జిల్లా ముదిరాజ్ సంఘం ఉపాధ్యక్షుడు మ్యాకల కనకయ్య ముదిరాజ్ మృతుడి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. వారితో పాట చెక్కల నర్సింలు, కుమ్మరి పోచయ్య, కొట్టాల మహేష్, తదితరులు ఉన్నారు.

## ఘనంగా శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి రావి చెట్టు హనుమాన్ దేవాలయ వార్షికోత్సవం

### అంగరంగ వైభవంగా శివపార్వతుల కళ్యాణం





అక్షర విజేత గజ్వేల్:

సిద్దిపేట జిల్లా మర్క్యూక్ మండలం పాములపర్తి గ్రామంలో మంగళవారం రోజు శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి రావిచెట్టు హనుమాన్ దేవాలయ ద్వితీయ వార్షికోత్సవం మురికి అరుణ శ్యాంసుందర్ దంపతులు,అర్థం జ్యోతి లక్ష్మణ్ దంపతులు,బేతి శ్రావణి మధుసూదన్ రెడ్డి దంపతులు పూజా కార్యక్రమంలో పాల్గొని అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఉదయం గణపతి పూజ,పుణ్యాహవచనం,కలశ స్థాపన,గోపూజ హెూమం,అభిషేకం నిర్వహించారు.అనంతరం శ్రీ పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం వేద పండితులు తిగుళ్ల సనాతన సారధి ఆధ్వర్యంలో అట్టహాసంగా నిర్వహించారు.స్వామివారి కల్యాణానికి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని కనుల పండుగగా వీక్షించారు.ఈ సందర్భంగా వేద పండితులు మాట్లాడుతూ శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి అశ్వత్థ ఆంజనేయ స్వామి కరుణా కటాక్షం ఎల్లవేళలా పాములపర్తి గ్రామ ప్రజలందరికీ ఉండాలని స్వామివారిని వేడుకున్నారు.అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేసి,అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన తాజా మాజీ ఎంపీపీ పాండు గౌడ్,తాజా మాజీ జెడ్పిటిసి మంగమ్మ రామచంద్రం,మాజీ నాచారం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ హనుమంతరావులను దేవాలయ అర్చకులు శ్రీనివాసా చార్య ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో రామాలయం అర్చకులు దేశాయి రాజశేఖర శర్మ,మండల బిసి సెల్ అధ్యక్షుడు మ్యాకల కనకయ్య ముదిరాజ్,బెల్దే కృష్ణమూర్తి,బేతి వెంకట్ రెడ్డి,బేతి నరేందర్ రెడ్డి,బేతి కృష్ణారెడ్డి,మల్లారెడ్డి,బెల్దే నాగేందర్,బెల్దే అశోక్,బెల్దే లక్ష్మీనరసయ్య,చకిలం రమేష్,ఉప్పరి నర్సింగరావు,బెల్దే వెంకటేష్,బెల్దే నరేష్,క్రాంతి కుమార్,గిరి,జర్నలిస్టు దొడ్డచారి,బేతి భాను ప్రకాష్ రెడ్డి,గంధాల వెంకటేశ్ రావి చెట్టు హనుమాన్ దేవాలయ భక్త బృందం,అధిక సంఖ్యలో మహిళలు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ధర్నాతో సంబంధంలేని వారిని అరెస్ట్ చేశారు

### ఆవేదన వ్యక్తంచేసిన విఓఏలు



అక్షరవిజేత,పాపన్నపేట

ధర్నాతో సంబంధంలేని తమరిని పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారని తెలంగాణ స్వతంత్ర యూనియన్ జిల్లా అధ్యక్షులు సాయాగౌడ్, నాయకులుపరమాత్మ, కిష్టయ్య, సాయిలు,సుధాకర్,వెంకటేశం,దుర్గయ్య,నర్సింలు, విట్టల్,నాగయ్య లు తెలిపారు. మంగళవారం వారు విలేకరులతో మాట్లాడుతూ తమకు ప్రభుత్వం అనుకూలంగా ఉన్నందున ధర్నాకు ఏలాంటి సంబంధంలేదని పేర్కొన్నారు.

# ఎన్జీవోస్ భవన్‌లో పీస్ కమిటీ శాంతి సమావేశం నిర్వహించిన సిద్దిపేట ఏసిపి మధు






**అక్షర విజేత సిద్ధిపేట**

సిద్ధిపేట ఏసిపి మధు, మాట్లాడుతూ భారతదేశ భిన్నత్వంలో ఏకత్వంగా ప్రణవిల్లుతుందని తెలిపారు. మరియు జాతిమతం కులం వర్గం అనే బేధాలు లేకుండా అందరూ కలిసిమెలిసిగా ఉండడం చాలా ముఖ్యమని తెలిపారు ఏదైనా సంఘటన జరిగితే మత పెద్దలు కుల పెద్దలు ముందుకు వచ్చిసమస్యను పరిష్కరించే విధంగా పలు చర్యలు చేపట్టాలని సూచించారు. మరియు ఏదైనా సంఘటన జరిగినప్పుడు వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్లో తెలియపరచాలని సూచించారు. ఈ మధ్య కాలంలో ఏ చిన్న సంఘటన జరిగినా చాలామంది సోషల్ మీడియాల ద్వారా వైరల్ చేయడం జరుగుతుంది, అలాంటి పరిణామాలు సమాజానికి మంచిది కాదని సూచించారు. అన్ని మతాలను కులాలను గౌరవించుకుంటూ సమాజంలో ముందుకు వెళ్లడం చాలా ముఖ్యమని తెలిపారు. తప్పు చేసిన వారిని చట్టం తప్పకుండా శిక్షిస్తుందన్నారు. ముఖ్యంగా యువతతో తల్లిదండ్రులు పెద్దలు కమ్యూనికేషన్ సత్సంబంధా లు కలిగి ఉండాలని తెలిపారు. భవిష్యత్తులో ఎలాంటి సంఘటనలు జరగకుండా చూడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందన్నారు. యువత ఆలోచన పెంచుకోవాలి ఆవేశాన్ని తుంచాలని తెలిపారు. మైండ్ సెట్ మంచిగా ఉంటే మంచి ఆలోచనలు వస్తాయని తెలిపారు. శాంతి భద్రతలు పటిష్టంగా ఉన్నాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ అభివృద్ధి సంక్షేమం గురించి పాటుపడాలన్నారు. సిద్ధిపేట పట్టణ పరిసర ప్రాంతాల్లో ఉన్న ప్రజలు హిందూ ముస్లింలు శాంతి కాముకులని కొనియాడారు. సిద్ధిపేట ఎన్నో రంగాలలో ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించవలసిన అవసరం ఉందన్నారు. సోషల్ మీడియా లో వచ్చే మంచిని స్వీకరించాలని చెడును త్రంచివేయాలని తెలిపారు. సోషల్ మీడియా యువత భావజాలాలకు అనుకూలంగా తీసుకోవాలని సూచించారు. స్కూల్ లలో కాలేజీలలో సోషల్ మీడియా సైబర్ నేరాలు మరియు చట్టాల గురించి పోలీసులు, షీటీమ్ సిబ్బంది అధికారులు ప్రతిరోజూ అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంజరుగుతుందన్నారు. బయట ఉండే యువతకు ప్రజలు ప్రజాప్రతినిధుల సహకారం తో సోషల్ మీడియా తదితర అంశాల గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. మతాలకు అతీతంగా బ్రతకడం మన సమాజ అభివృద్ధికి చాలా ముఖ్యమని తెలిపారు. సోషల్ మీడియాలో మతాలకు కులాలను రెచ్చగొట్టే విధంగా ఇతర మనోభావాలను దెబ్బతీసే విధంగా ఎవరైనా పోస్టులు చేసినా వారి పై చట్టపరమైన చర్యలు తీసుకుంటా మని అట్లాంటివి కుల పెద్దలైన మీ దృష్టికి వస్తే వెంటనే పోలీసులకు తెలియపరచాలని సూచించారు.

సోషల్ మీడియాలో ఇతరులను వేధించే మరియు భావజాలా లను వక్రీకరించే యువతను కొంతమందిని గుర్తించడం జరిగిందని వారితల్లిదండ్రుల సమక్షంలో వారికి కౌన్సిలింగ్ నిర్వహిస్తామని తెలిపారు. ఆదర్శవంతమైన సమాజాన్ని తయారు చేయడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులు ఇతర అధికారులు మరియు హిందూ ముస్లిం కుల పెద్దలు మాట్లాడుతూ సిద్ధిపేట పట్టణం పరిసర ప్రాంతాల్లో హిందూ ముస్లింలు అన్ని పండుగలు కలిసి చేసుకుంటామని ఎవరికి ఏ ఆపద వచ్చిన వారి ఇంటికి వెళ్లి పరమార్శించడం మరియు ఆర్థిక సహాయం చేయడం ఒక అలవాటుగా ఉందని తెలిపారు. మతాలకు కులాలకు అతీతంగా బతకడం సిద్ధిపేట పట్టణ ప్రజల ఆనవాయితని తెలిపారు. హిందూ ముస్లిం భాయి భాయి గా ఉంటూ ఎన్నో సమస్యలు పరిష్కరించుకోవడం జరిగిందన్నారు. ఒకరికొకరం గౌరవించుకుంటూ అన్నదమ్ముల వలె కలిసి ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్లు వాసుదేవరావు, ఉపేందర్, విద్యాసాగర్,అయితే బాలరాజేశం, జనార్ధన్, బొమ్మల యాదగిరి, బైరి శంకర్, రాజారాం, ఎజాజ్ హైమద్, అత్తు ఇమామ్,జావిద్,ఖలీమ్,గౌస్ ఉద్దీన్,మొహిజ్, కృష్ణ కలేబ్, జెర్మియా, సైమాన్, మరియు తదితర కుల పెద్దలు మత పెద్దలు పాల్గొన్నారు.

## ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో దీవించాలి

**కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అర్ధ సుధాకర్ రెడ్డి**



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి**

ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అర్ధ సుధాకర్ రెడ్డి మంగళవారం వికారాబాద్ జిల్లా మున్సిపల్ లోని ధన్నారం వార్డులో నిర్వహించిన శ్రీ ఎల్లమ్మ తల్లి జాతర కార్యక్రమంలో గ్రామస్తుల ఆహ్వానం మేరకు ముఖ్య అతిధిగా వికారాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అర్ధ. సుధాకర్ రెడ్డి, శ్రీనివాస్ ముదిరాజ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు వారిని శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీసెల్ జిల్లా కార్యదర్శి జంగయ్య, వెంకట్ రామ్ రెడ్డి, ఆనంద్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ లో 10, మందికి రూ.13,500/-వేల జరిమానా

**డ్రంక్ అండ్ డ్రైవ్ లో ఒక వ్యక్తికి 3 రోజుల జైలు శిక్ష, 1000/- జరిమానా**

**అక్షర విజేత సిద్ధిపేట**

సిద్ధిపేట ట్రాఫిక్ సీఐ ప్రవీణ్ కుమార్, సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం సిద్దిపేట పట్టణంలో నర్సాపూర్ చౌరస్తా, ఎంపీడీవో ఆఫీస్ చౌరస్తా, చౌరస్తాలలో మరియు రాజీవ్ రహదారిపై వాహనాలు తనిఖీ చేయగా, 10 మంది మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా మంగళవారం రోజు సిద్దిపేట సెకండ్ క్లాస్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కాంతారావు, న్యాయమూర్తి ముందు హాజరుపరచగా విచారణ చేసి 10 మందికి కలసి ? 13,500/–వేల రూపాయల జరిమాన విధించారు. ఒక్కరికి 3 రోజుల జైలు శిక్ష విధించారు. మూడు రోజుల జైలు శిక్ష పడిన అతని వివరాలు మహమ్మద్ జావిద్ తండ్రి సిరాజుద్దీన్, నివాసం ఉస్మాన్ పుర కామారెడ్డి పట్టణం. ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ ప్రవీణ్ కుమార్, మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడవదని, మరియు రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించే వాహనాలు నడపాలని,రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు.

# న్యాయవాదులపై దాడులు జరగకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలి




**న్యాయవాది ఇజ్రాయిల్ కి నివాళులర్పించిన శ్రీ మంద కృష్ణ మాదిగ**



**అక్షర విజేత మహేశ్వరం**

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుమ్మలూరు గ్రామానికి చెందిన మాదిగ న్యాయవాది ఇజ్రాయిల్, నిన్న హత్యకు గురై మరణించడం జరిగింది.

ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ, ఇజ్రాయిల్, భౌతిక దేహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించరు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చి వారికి ప్రగాఢ సానుభూతిని తెలపరు. ఈ సందర్భంగా మందకృష్ణ మాదిగ, మాట్లాడుతు ఒక మాధిగ న్యాయావధుని కోల్పోవడం మాదిగ జాతికి తీరని నష్టం జరిగిందనీ ఆవేధనా వ్యక్తం చేశాడు . ఈ హత్య వెనుక బలమైన కారణం ఉండొచ్చని కుటుంబ సబ్యులు ,ప్రజాలు అనుమానిస్తున్నారు. కాబట్టి కాంగ్రెస్ ప్రభుత్వం ధినిపై ఒకమిటీ వేసి విచారణ చేసి ధోషికి కటిన శిక్ష వేయాలని డిమండ్ చేస్తున్నం. ఈ కార్యక్రమములో పాల్గొన్నావారు

ఎంఎస్పి జిల్లా అధ్యక్షుడు రావుగళ్ల బాబు మాదిగ ,జిల్లా కో ఇంచార్జిలు మద్దిలేటి మాదిగ,గట్టగల్ల ప్రశాంత్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు పెంటనోళ్ల నర్సింహ మాదిగ, మహేశ్వరం మండలం ఇంచార్జ్ బక్కని రవి మాధిగ, మండలాధ్యక్షుడు ఎర్ర కృష్ణ మాదిగ,మండలాధ్యక్షుడు ఎర్ర గణేష్ మాదిగ, సీనియర్ నాయకులు హనుమగళ్ల చంద్రయ్య మాదిగ,ఒత్తుల రఘుపతి మాదిగ,నందిగామ నర్సింహ మాదిగ, జంగయ్య మాదిగ, స్వామి మాదిగ, జగన్ మాదిగ, ప్రవీణ్ మాదిగ, ప్రేమ్ రాజ్ మాదిగ, రాకేష్ మాదిగ ,బొర్రా రవి మాదిగ,రత్నం మాదిగ,తదితరులు పాల్గొన్నారు.

## ప్రగతి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు

**చలివేంద్రం ఏర్పాటుచేయడం అభినందనీయం గజ్వేల్ సిఐ సైదా**




**అక్షర విజేత గజ్వేల్:**

వేసవిలో దాహం తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం ఆభినందయమని గజ్వేల్ సీఐ సైదా అన్నారు. మంగళవారం ధర్మారెడ్డిపల్లి లో అదే గ్రామానికి చెందిన ప్రగతి యూత్ అసోసియేషన్ వారు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సీఐ సైదా, జిల్లా బాలల సంక్షేమ సమితి సభ్యులు దేశబోయిని నర్సింహులుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవిలో బాటసారులు దాహార్తిని తీర్చేందుకు ముందుకు రావడం అభినందనీయం అని ఎండల తీవ్రత రోజురోజుకూ పెరిగిపోతున్నదని,నిత్యం పరిసర గ్రామాల నుంచి వారి దాహార్తిని తీర్చడానికి ఇలాంటి చలి వేంద్రాలు ఎంతగానో ఉపయోగ పడతాయని పేర్కొన్నారు. యువత చెడు అలవాట్లకు పోకుండా గ్రామభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని వారు సూచించారు. అందరూ చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇలాంటి ఎన్నో గ్రామభివృధి కీ ఉపయోగపడు సామాజిక కార్యక్రమాలు చేస్తూ ముందికు సాగుతున్న ప్రగతి యూత్ అసోసియేషన్ వారిని అభినందించారు.

ఈ కార్యక్రమంలో ప్రగతి యూత్ అసోసియేషన్ సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




# ఎల్ఆర్ఎస్ పనులు మార్చు నెలాఖరులోగా పూర్తి చేయాలి

**అక్షర విజేత సిద్ధిపేట**



లే అవుట్ రెగ్యూలరైజేషన్ స్కీం ఎల్.ఆర్.ఎస్.పనులు మార్చి నెలాఖరులోగా పూర్తయ్యేలా చూడాలని జిల్లా కలెక్టర్ మను చౌదరితెలిపారు. మంగళవారం ఐడిఓసి లోని సమావేశ మందిరంలో ఎంపిడిఓ,మున్సిపల్ కమిషనర్ లతో ఎల్.ఆర్. ఎస్ డాక్యుమెంట్ అప్లోడ్,ఆన్ లైన్ డాటా ఎంట్రీ,ఎఫ్.టి. ఎల్. ప్రొహిబిటెడ్ ల్యాండ్ తదితరఅంశాలపై అధికారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,ప్రొహిబిటెడ్ ల్యాండ్ వివరాలను ఎంపిడిఓ లు గ్రామాల వారీగా తహసీల్దార్ల నుండితెప్పించుకొని స్పష్టత కలిగి ఉండాలని,ఎల్.ఆర్.ఎస్ లో ఫీజు జనరేట్ అయి, కట్టడాని కసిద్ధంగా ఉన్న వారి వివరాలను తెలుసుకొని సకాలంలో వారు ఫీజు చెల్లించేలా చర్యలుచేపట్టాలని సూచించారు.

అనంతరం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను గురించి మాట్లాడుతూ, మీ వద్ద ఉన్న దరఖాస్తులు ఒక సారి పునః పరిశీలించుకోవాలని,ఇంటి నిర్మాణ పనులు ప్రారంభించి సకాలంలో నిర్మాణాన్నిపూర్తి చేయడానికి గుత్తేదారు ముందు కు వచ్చిన,గుత్తేదారు మధ్యలో ఆపేసిన పనులు ఆ ఇంటి యజమాని పూర్తి చేసుకోవడానికి ఆసక్తి చూపిన పూర్తి చేసుకునేలా చూడాలని,అత్యంత పేదరికంలో ఉన్న వారికి జిల్లా లేదా మండలసమాఖ్యలు లేదా స్వయం సహాయక సంఘాల ద్వారా రుణాలు ఇప్పించి నిర్మాణాలను పూర్తి చేయించాలని, అనంతరం వాటిని రీయింబర్స్ మెంట్ చేసుకోవాలని సూచించారు. బేస్ మెంట్ వరకు పూర్తయిన పనులకు సంబంధించిన బిల్లులవివరాలు వెంటనే అప్లోడ్ చేయాలని, వాటికి చెల్లింపులు చేయడానికి ప్రభుత్వంసిద్ధంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపిఓ దేవకిదేవి, డిటిసిపిఓ వందనం,హౌజింగ్ పిడి దామోదర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# కుక్క దాడిలో చిన్నారికి తీవ్ర గాయాలు

అక్షర విజేత గజ్వేల్:



సిద్ధిపేట జిల్లా జగదేవపూర్ మండల కేంద్రంలో కుక్క దాడిలో బాలిక తీవ్రంగా గాయపడిన ఘటన జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం జగదేవ్ పూర్ లోని దౌలాపూర్ రోడ్డులో నివాసం ఉంటున్నా సుష్మ, బస్వరాజ్ దంపతుల కూతురు సానిధ్య స్థానిక ప్రైవేట్ పాఠశాలలో ఎల్కేజీ చదువుతుంది ఉదయం పాఠశాలకు వెళ్లి మధ్యాహ్నం ఇంటికి వచ్చిన సానిధ్య సాయంత్రం బయట ఆడుకుంటుండగా కుక్క దాడి చేసింది. అంతకు ముందు ఒక వృద్ధురాలిని కరవడానికి వెళ్లగా వృద్ధురాలు కట్టే తో కొట్టడంతో పరుగు తీసిన కుక్క చిన్నారిపై దాడి చేసింది. దీంతో సానిధ్య తీవ్రంగా గాయపడింది వెంటనే కుటుంబ సభ్యులు గజ్వేల్ ఆస్పత్రికి తరలించారు.

# శ్రీ అరవిందో ధ్యాన మందిర వారోత్సవాలను విజయవంతం చేయాలి



అక్షర విజేత గరిడేపల్లి

ఏప్రిల్ ఒకటి నుండి గడ్డిపల్లి లో జరిగే శ్రీ అరవిందో ధ్యాన మందిర 53వ వార్షికోత్సవాలను విజయవంతం చేయాలని కమిటీ ముఖ్య నిర్వాహకులు ఘంటా సుధాకర్ రెడ్డి, సుందరి నాగేశ్వరరావు తెలిపారు. మండలంలో గడ్డిపల్లి గ్రామంలో మంగళవారం ఏడు గ్రామాల పెద్దలతో సమావేశం నిర్వహించి ఏప్రిల్ 1 నుండి 4 వరకు వారోత్సవాలను నిర్వహించాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో మేకల శోభన్ బాబు రామినేని వెంకటేశ్వర్లు శానం వీరభద్రయ్య బచ్చు కృష్ణయ్య సైదయ్య ఉపేందర్ ఆర్తి శ్రీనివాస్ వీరయ్య పోలా జానకి రామయ్య అనంత మహేష్ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఒకే దేశం ఒకే ఎన్నిక వర్క్ షాప్‌ను విజయవంతం చేయాలి

**బిజెపి మండల శాఖ అధ్యక్షుడు ఊర నవీన్ రావు**

అక్షర విజేత, గణపురం:



గణపురం మండల కేంద్రంలోని శ్రీ రాజరాజేశ్వర ఫంక్షన్ హాల్ లో నిర్వహించనున్న ఒకే దేశం ఒకే ఎన్నికఅనేఅంశంపైనిర్వహించనున్న వర్క్ షాప్ ను విజయవంతం చేయాలని బిజెపి మండల శాఖ అధ్యక్షులు ఊర నవీన్ రావు మంగళవారం విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు ఏడు నూతల నిశిదర్ రెడ్డి హాజరుకానున్నట్లు నవీన్ రావు తెలిపారు. ఈ కార్యక్రమం లో బీజేపీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై వర్క్ షాప్ ను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# గరిడేపల్లి ఎంఎస్ భవన్లో అఖిలపక్ష సమావేశం



అక్షర విజేత గరిడేపల్లి

మండల కేంద్రమైన గరిడేపల్లి లో ఎమ్మెస్ భవన్లో టోల్గేట్ విషయంపై అఖిలపక్ష పక్ష నాయకుల కార్యక్రమం నిర్వహించినట్లు సిపిఎం మండల కార్యదర్శి యాకూబ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంజన్ రెడ్డి టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కృష్ణ నాయక్ మాట్లాడుతూ రాజకీయాలకి అతీతంగా అందరం కలిసి టోల్గేట్ విషయంలో ఉన్నత అధికారులపై ఒత్తిడి తీసుకొచ్చి50. కిలోమీటర్ లోపు టోల్గేట్ రుసుము లేకుండా మన మండలాన్ని తీసుకోవటం కోసం అన్ని రాజకీయ పక్షాలు ఒత్తిడి తేవాలని పిలుపునిచ్చారు ఈనెల 27వ తారీఖు నాడు మిర్యాలగూడ నేరేడుచర్ల గరిడేపల్లి మండలాలకు సంబంధించిన అఖిలపక్ష నాయకులందరూ హాజరై టోల్గేట్ విషయంలో అక్కడే చర్చించి ఆందోళన చేయుటకు నిర్ణయం జరిగినట్లు నాయకులు తెలిపార కార్యక్రమంలో పిఎసిఎస్ మాజీ చైర్మన్ సింగిరెడ్డిమాజీ ఎంపీటీసీ పెండెం వీరయ్య గౌడ్ బిజెపి మండల నాయకులు జెనిగల శ్రీనివాస్ గౌడ్ చిత్తలూరు సోమయ్య గౌడ్ సిపిఎం పార్టీ నాయకులు దోసపాటి భిక్షం చామకూరి అంజి పిఎసిఎస్ డైరెక్టర్ ముత్యాలు గౌడ్ తెలుగుదేశం పార్టీ నాయకులు కీసర నాగయ్య ప్రముఖ వ్యాపారులు గేల్లి సతీష్ పైడిమర్రి నరసింహారావు గుండు సైదులు తదితరులు పాల్గొన్నారు.

# అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కనెక్షన్‌కి అనుమతి తప్పనిసరి

**కమిషనర్ అశ్రిత్ కుమార్ మంగళవారం రోజు పట్టణంలోని పలు ప్రాంతాల్లో పర్యటించడం జరిగింది.**





అక్షర విజేత సిద్ధిపేట

సిద్దిపేట పట్టణంలోని పాత మార్కెట్లో కూరగాయల విక్రయదారులతో మాట్లాడడం జరిగింది. ప్రతిరోజు తమ దుకాణాల వద్ద వెలుపడేటటువంటి చెత్తను రోడ్డుపైన బహిరంగ ప్రాంతాల్లో వేయకూడదని సూచించారు. ప్రతిరోజు ఉదయాన్నే పాత మార్కెట్లోకి మున్సిపల్ వారి చెత్త వాహనం వస్తుందని అటు చెత్త వాహనానికి మాత్రమే కూరగాయల వ్యర్థాలను అందజేయాలని సూచించారు. కూరగాయల విక్రయదారులకు మరియు కూరగాయలు కొనుగోలు చేయుట కు వచ్చినటువంటి పట్టణ ప్రజల కొరకు ఏర్పాటు చేసినటు వంటి పబ్లిక్ టాయిలెట్లు గత కొద్ది రోజులుగా అందుబాటులో లేవని కమిషనర్ దృష్టికి తీసుకురాగా వెంటనే అట్టి పబ్లిక్ టాయిలెట్ యొక్క నిర్వాహకుడు పిలిచి వెంటనే మూత్రశాల లను మరమ్మతులు చేయించి త్వరితగతిన తిరిగి ప్రజల సౌకర్యార్థం వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు.

34 వార్డులో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్యను సిబ్బందితో వెళ్లి పరిశీలించడం జరిగింది. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఛాంబర్ తెరిచి చూడగా అందులో ప్లాస్టిక్ కవర్లు, శానిటరీ ప్యాడ్స్ ఉండడం గమనించి చుట్టుపక్కల ప్రజలను పిలిచి ప్లాస్టిక్ కవర్లు, శానిటరీ ప్యాడ్స్ మున్సిపల్ చెత్త వాహనానికి అందజేయాలని ఎవరు కూడా బాత్రూంలో వేయకూడదని అలా చేయడం వలన ఛాంబర్ బ్లాక్ అయిపోయి నీటి సరఫరా ఆగిపోయి సమస్యలు తలెత్తుతాయని అవగాహన కల్పించారు. ఇంటిగ్రేటెడ్ మార్కెట్ లో సైతం వెలువడి కూరగాయల వ్యర్థాలను వేరు చేయాలని ఎవరైనా అట్టి వ్యర్థాలను బహిరంగ ప్రదేశాల్లో వేసినట్లయితే వారికి జరిమానా తప్పదన్నారు. ఇంటిగ్రేటెడ్ మార్కెట్లో ఉన్నటువంటి శౌచాలయాల నిర్వహణను పరిశీలించారు. ఇంటిగ్రేటెడ్ మార్కెట్ కి కూరగాయలు కొనుగోలు చేయుటకు ఎంతో మంది వస్తుంటారని కావున ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు.

21 వ వార్డులో టిఫిన్ సెంటర్ భవనం యొక్క అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ కనెక్షన్ మున్సిపల్ వారి అనుమతి లేకుండా తీసుకోవడం గమనించి వారికి 15000 రూపాయల జరిమానా విధించాలని కమిషనర్ ఆదేశించారు. పట్టణంలో ఎక్కడైనా అనుమతులు లేకుండా అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ కనెక్షన్ తీసుకున్నట్లయితే వారు తప్పనిసరిగా అనుమతులకు దరఖాస్తు చేసుకోవాలని దానికి సంబంధించిన రుసుము చెల్లించాలనీ లేనిపక్షంలో భారీ జరిమానాలు తప్పవన్నారు. మరియు కాంచిట్ చౌరస్తా పెద్ద సైతం ఏ 1 చికెన్ సెంటర్ దుకాణంనీ చికెన్ వ్యర్థాలను నేరుగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీలో కి వేస్తున్నారని గమనించి వారికి 1500 రూపాయలజరిమానా మరియు జమూన్ చికెన్ సెంటర్ వారికి 1000 రూపాలయల జరిమానా విధించడం జరిగింది.

# మున్నూరు కాపు సంఘం నాయకుల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి,ఎమ్మెల్యేకు పాలాభిషేకం

**ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు కృషితోనే బిచ్కుంద మున్సిపాలిటీగా ఏర్పడింది**




అక్షర విజేత బిచ్కుంద

బిచ్కుందను మున్సిపాలిటీగా ప్రకటించినందుకు మున్నూరు కాపు సంఘం నాయకుల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, జుక్కల్ శాసనసభ్యులు తోట లక్ష్మీకాంతరావుకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జుక్కల్ నియోజకవర్గం ఏర్పడినప్పటి నుండి ఇప్పటివరకు ఒక్క మున్సిపాలిటీ లేదని, ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు కృషితోనే నియోజకవర్గంలో బిచ్కుంద మున్సిపాలిటీ ఏర్పడిందన్నారు. దీంతోపాటు కాంగ్రెస్ ప్రభుత్వం లెండి ప్రాజెక్టుకు 42 కోట్లు విడుదల చేయడం ఎంతో ఆనందకరమైన విషయమన్నారు. లెండి కాలువ నీటితో రైతులు రెండు పంటలు సాగు చేయడం ఎంతో సంతోషకరమైన విషయమన్నారు. ఎమ్మెల్యే కృషితోనే జుక్కల్ నియోజకవర్గం అన్ని రంగాల అభివృద్ధిలో ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. గత పాలకులతో పోల్చుకుంటే జుక్కల్ నియోజకవర్గం కాంగ్రెస్ పరిపాలనలో అభివృద్ధి పథంలో నడుస్తుందన్నారు. ఎమ్మెల్యేకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు మండల అధ్యక్షులు దెర్పుల్ సంతోష్, పట్టణ అధ్యక్షులు సాయిని అశోక్, సోపన్ సార్, దడ్గి నాగ్నాథ్, దెర్పుల్ గంగాధర్, గడ్డం అరవింద్ సార్, కొట్టంకాడి పండరి, హాజీ బాల్రాజ్, సాయిని బస్వరాజ్, బాలకృష్ణ, పోతుల అనిల్ స్వామి మున్నూరు కాపు సంఘం నాయకులు పాల్గొన్నారు.

# హుస్నాబాద్ కు ప్రభుత్వ ఇంజనీర్ కళాశాల మంజూరుకు కృషి చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ధన్యవాదములు.

**మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ గీకురు రవీందర్**

అక్షర విజేత:చిగురుమామిడి:



ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో శాతవాహన యూనివర్సిటీ పరిధిలో రెండు కళాశాలలు మంజూరు చేయడం పట్ల జిల్లా ప్రజలు హర్షిస్తున్నారని కరీంనగర్ మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ గీకురు రవీందర్ అన్నారు. చిగురుమామిడి మండల కేంద్రంలో మీడియాతో రవీందర్ మాట్లాడుతూ హుస్నాబాద్ లో 44.12కోట్ల వ్యయంతో ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటుకు అనుమతులు ఇచ్చారని,ఇందులో భవన నిర్మాణానికి 15.12 కోట్ల నిధులు ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. బీ.టెక్ నాలుగు కోర్సుల్లో ప్రతీ కోర్సుకు 60మంది విద్యార్థుల చొప్పున చదవడానికి అవకాశం ఉందన్నారు.అలాగే శాతవాహన యూనివర్సిటీ ప్రాంగణములో 22.96కోట్ల వ్యయముతో న్యాయ కళాశాల మంజూరు కాగా భవన నిర్మాణానికి 17.96కోట్ల నిధులు విడుదల చేశారు. ఈ న్యాయ కళాశాలలో మూడేళ్ళ ఎల్ ఎల్ బి, రెండేళ్ల ఎల్ ఎల్ ఎం కోర్సులకు అనుమతి ఇచ్చారన్నారు. ఈ మేరకు ప్రభుత్వ కార్యదర్శి యోగితా రాణా రెండు వేర్వేరు జీవోలను జారీ చేశారు. అంతేగాక రాష్ట్రములో ఏడు కొత్త నవోదయ విద్యాలయాల ఏర్పాటుకు రాష్ట్ర మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ కేంద్ర విద్యా శాఖ సహాయ మంత్రి జయంత్ చౌదరికి ప్రతిపాదించడం, అందుకు కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించడం, అందులో భాగంగా హన్మకొండ జిల్లా వంగరలో నవోదయ విద్యాలయం ఏర్పాటును పరిశీలిస్తామని చెప్పడం సంతోషకరమన్నారు. ఈ సందర్భంగా కళాశాలల ఏర్పాటుకు కృషి చేసిన కృషి చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ కు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదములు తెలిపారు.

# పార్లమెంట్ మార్చ్‌లో పాల్గొన్న ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వరదబట్టు వేణు రాజ్



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి

బిజెపి అవలంబిస్తున్న జాతీయ విద్యా విధానం, యూజీసీ డ్రాఫ్ట్ రెగ్యులేషన్స్ నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ 2020, విద్యా కాషాయీకరణ తదితర అంశాలను వ్యతిరేకిస్తూ జంతర్ మంతర్ వద్ద నిర్వహించిన నిరసన, పార్లమెంట్ మార్చ్ కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వరదబట్టు వేణురాజ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి రాహుల్ గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఇండియా అలయన్స్ స్టూడెంట్ ఆర్గనైజేషన్స్ ఆధ్వర్యంలో ఎన్ఎస్ యుఐ ప్రధాన బాధ్యత తీసుకుని ఎన్ ఎస్ యు ఐ జాతీయ అధ్యక్షుడు వరుణ్ చౌదరి ఆధ్వర్యంలో ఢిల్లీ లో జంతర్ మంతర్ వద్ద నిర్వహించిన నిరసన కార్యక్రమం, పార్లమెంట్ మార్చ్ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర అధ్యక్షుడు ఎడవల్లి వెంకట స్వామితో పాటు ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వరదబట్టు వేణురాజ్, రాహుల్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన పార్లమెంట్ మార్చ్ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ నాయకులను అరెస్ట్ చేసి విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ జాతీయ కార్యవర్గ సభ్యులతో పాటు ఆయా రాష్ట్రాల ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు , రాష్ట్ర ప్రధాన కార్యదర్శిలు ఆయా జిల్లాలకు చెందిన ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# సమావేశంలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు! పబ్బారమేష్ గుప్తా!!




అక్షర విజేత ,శివంపేట.

బిఆర్ఎస్ పార్టీ మెదక్ జిల్లా ముఖ్య నాయకుల సమావేశ కార్యక్రమాన్ని మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు పద్మ దేవేందర్ రెడ్డిసమావేశాన్నిఏర్పాటు చేశారు. ఆ సమావేశ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు పబ్బ రమేష్ గుప్తా హాజరైనారు. ఈ సమావేశ కార్యక్రమానికి మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు, మాజీ ఎమ్మెల్సీ షేర్ సుభాష్ రెడ్డి, మధుసూదనా చారి, ఫారుక్ ఖాన్, పద్మ దేవేందర్ రెడ్డి, బట్టి జగపతి మెదక్ జిల్లాలోని బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు అని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పబ్బ రమేష్ గుప్తా అన్నారు. మాజీ మంత్రి హరీష్ రావు మెదక్ జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పద్మా దేవేందర్ రెడ్డి శివంపేట మండల బి నాయకుల స్థితిగతుల గురించి మరియు యోగక్షేమాలు అడిగారని తెలిపారు.

# స్కాలర్స్ పాఠశాల నుండి నవోదయకు విద్యార్థులు ఎంపిక




అక్షర విజేత బిచ్కుంద

కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రానికి చెందిన స్కాలర్స్ పాఠశాల నుండి ముగ్గురు విద్యార్థులు నవోదయకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ సత్యవీర్ పేర్కొన్నారు. పాఠశాల నుండి జి.పల్లవి, జి.నయన్, జయప్రకాష్ నవోదయ సీటు సంపాదించారు. పాఠశాల నుండి నవోదయకు విద్యార్థులు ఎంపిక కావడం పట్ల పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. నవోదయకు ఎంపికైన విద్యార్థులకు తోటి విద్యార్థులు, ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు.

# రాయిని గూడెం వాసికి డాక్టరేట్

అక్షర విజేత గరిడేపల్లి



గరిడేపల్లి మండలం రాయినిగూడెం గ్రామానికి చెందిన గుండు పూర్ణచంద్రావు డాక్టరేట్ పొందినట్లు మంగళవారం ఆయన కుటుంబ సభ్యులు, మాజీ సర్పంచ్ గుండు గురవయ్య తెలిపారు. ఉస్మానియా విశ్వవిద్యాల యంలో కంప్యూటర్ డిపార్ట్మెంట్ లోని ఐటి విభాగంలో డాక్టర్ బి బి నరసింహ పర్యవేక్షణలో ఆన్ ఎఫెక్టివ్ మెకానిజం ఫర్ ఫేక్ న్యూస్ డిటెక్షన్ అనే అంశంపై పరిశోధన పూర్తి చేశారు. ఈ పరిశోధన చేసినందుకు ఉస్మానియా యూనివర్సిటీ గెజిట్ ద్వారా గుండు పూర్ణచంద్రరావుకు డాక్టరేట్ ప్రధానం చేశారు. గీత కార్మిక వృత్తిలో ఉన్న కుటుంబంలో జన్మించి నేడు డాక్టరేట్ పొందడం పట్ల కుటుంబ సభ్యులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

# డిగ్రీ కళాశాలలో ఎయిడ్స్ పై అవగాహన




అక్షర విజేత బిచ్కుంద

కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్ లో తెలంగాణ యూనివర్సిటీ ఆదేశాల మేరకు ప్రిన్సిపాల్ %ఖ%.అశోక్ అధ్యక్షతన ఎన్ఎస్ఎస్ యూనిట్ ఒకటి మరియు రెండు ప్రోగ్రాం ఆఫీసర్స్ ఎయిడ్స్ అవగాహన సదస్సు నిర్వహించారు. తెలంగాణ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ ఎయిడ్స్ అంటువ్యాధి కాదని, మన రాష్ట్రంలో సుమారు 1,50,000 మంది ఎయిడ్స్ వ్యాధి బారిన పడ్డారని, ఎక్కువగా 15 నుండి 25 సంవత్సరాల వయసుగల వారు ఉన్నారన్నారు. అనంతరం రిసోర్స్ పర్సన్ డాక్టర్ ప్రసన్న రాణి మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి పై అవగాహనన కల్పించి, గ్రామాలలో చైతన్య పరచాలని వాలంటీర్స్ ని సూచించారు. ఉపన్యాస,వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆఫీసర్లు డాక్టర్ జి. వెంకటేశం, సంజీవరెడ్డి, ఐక్యుఏసి కోఆర్డినేటర్ డాక్టర్ జి రమేష్ బాబు, అధ్యాపకులు మరియు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మోర్తాడ్ సొసైటీలో మహాజన సభ



అక్షర విజేత, మోర్తాడ్

: మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ శాఖ సంఘంలో మంగళవారం మోర్తాడ్ సొసైటీ చైర్మన్ బద్దం అశోక్ రెడ్డి అధ్యక్షతన మహాజనసభ నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ వరి కొనుగోలు కేంద్రం లో అమ్మిన రైతులందరికి 500 రూపాయలు ఇవ్వాలని తీర్మానం చేశారని అలాగే రైతు భరోసా 5 ఎకరాలా పైన ఉన్న వారికి కూడా ఇవ్వాలని తీర్మానం చేశామని చైర్మన్ అన్నారు అనంతరం సంఘ అర్ధ సంవత్సర జమా ఖర్చులు చదివి సొసైటీ కార్యదర్శి వినిపించారు. ఈ సమావేశంలో ఎన్ ఎన్ డి సి సి బి డైరెక్టర్ మోత్కు భూమన్న, ఉపాధ్యక్షులు దడివే నవీన్, సంఘ సభ్యులు భూతిపురం మహిపాల్, ఎలాల భూమారెడ్డి, నాయికపు సాయన్న, ముత్యాల లక్ష్మణ్, బైత బాల మల్లేష్, కుంటా అశోక్ రెడ్డి, గొర్రె సత్తెమ్మ, శంకురి భూమేశ్వర్, గుర్రం గంగా సాయమ్మ సంఘ పరిధి గ్రామ రైతులు సొసైటీ కార్యదర్శి సిబ్బంది పాల్గొన్నారు.

# శివంపేట ప్రభుత్వ వైద్యశాలలో వైద్యులు సమయపాలన పాటించాలి!

**కేజీబీవీ వసతి గృహంలో విద్యార్థినిలకు మెనూ నీ పక్కాగా అమలు చేయాలి!!**
**మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ .**






అక్షర విజేత ,శివంపేట.

శివంపేట్ మండల కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానాల్లో ప్రసవాలు పెంచేందుకు వైద్యులు, వైద్య సిబ్బంది ని, రోజువారి మెనూను పక్కాగా అమలు చేయాలని కలెక్టర్ రాహుల్ రాజ్ సూచించారు. మెదక్ జిల్లా శివంపేట మండలం లోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, కస్తూరిబా గాంధీ విద్యాలయాన్ని మంగళవారం కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా శివంపేట మండలంలో దవాఖానలోని ఓపీ రిజిస్టర్ ను తనిఖీ చేశారు. ప్రతి నెలా ప్రభుత్వ, ప్రైవేట్ హాస్పిటల్ లలో అవుతున్న ప్రసవాల పై వివరాలు. కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు గర్భిణులు ప్రభుత్వ దవాఖానలకు వచ్చేలా అవగాహన కల్పించాలని వివరించారు.ఆసుపత్రిని ఎల్లవేళల పరిశుభ్రంగా ఉంచాలని, వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ అందుబాటులో ఉండాలన్నారు., పురుషుల వార్డ్ లను కలెక్టర్ సందర్శించి రోగులను పలకరించారు.ఎలా ఉన్నారు, ఎక్కడినుండి వచ్చారు, వైద్యం అందుతున్నదా, డాక్టర్ లు వస్తున్నారా, రోజులో ఎన్ని సార్లు వస్తున్నారు,.ఆసుపత్రిని ఎల్లవేళల పరిశుభ్రంగా ఉంచాలని, వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ అందుబాటులోఉండాలన్నారు.,అనంతరం మండలంలో కస్తూరిబా గాంధీ విద్యాలయాన్ని కలెక్టర్ పరిశీలించారు ముందుగా విద్యార్థులకు అందుతున్న మెనూ పరిశీలించి స్టోర్ రూమ్ లో పప్పు దినుసులు, కూరగాయలు నాణ్యతను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరిశుభ్రమైన వాతావరణంలో భోజనం తయారు చేయాలని, నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా అనుసరించాలని, సమయానుగుణంగా రుచికరమైన పోషకాహారాన్ని విద్యార్థినిలకు ఇవ్వాలని, ఉపాధ్యాయులు, సిబ్బంది హాజరు రిజిస్టర్ లను తనిఖీ చేసి, సమయపాలన ఖచ్చితంగా పాటించాలని సూచించారు , అనంతరం తరగతి గదులలో విద్యార్థినిల విద్య సామర్థ్యాలను ప్రశ్నలతో జవాబులతో పరీక్షించారు.విద్యాభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని, విద్యకు ప్రాధాన్యత ఇవ్వడంతో సమాజం బాగుపడుతుందని తెలిపారు. ప్రభుత్వ బడుల్లో చదివే విద్యార్థులకు గుణాత్మక విద్యతోపాటు మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు చెప్పారు. కస్తూరిబా గాంధీ విద్యాలయం పరిశుభ్రతకు, విద్యార్థుల భద్రతకు అధిక ప్రాధాన్యత పై దృష్టి సారించాలన్నారు.

ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్లు సాయి సౌమ్య, కస్తూరిబా గాంధీ విద్యాలయం ప్రిన్సిపాల్ మంజుల, సంబంధిత ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఒకేదేశం..ఒకే ఎన్నిక వలన సుస్థిర పాలన సాధ్యం!

అక్షరవిజేత మామడ:

భారతీయ జనతా పార్టీ తలపెట్టిన ఒకే దేశం ఒకే ఎన్నిక లో భాగంగా ఏలేటి. మహేశ్వర్ రెడ్డి నిర్మల్ శాసనసభ్యులు(భారతీయ జనతా పార్టీ బిజెఎల్పి నేత) సూచనల మేరకు మామడ మండల కేంద్రంలో నిర్వహించిన వర్క్ షాప్ కు ముఖ్య అతిథులుగా విచ్చేసినటువంటి అయ్యన్న గారి భూమయ్య పార్లమెంట్ ఇంచార్జ్ అదేవిధంగా బిజెపి సీనియర్ నాయకులు సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ అవినీతిరహిత ప్రభుత్వం అభివృద్ధి చెందిన దేశంగా మారాలంటే ఒకే దేశం ఒకే ఎన్నిక దేశానికి అత్యంత ఆవశ్యకం 1952 1967 వరకు జరిగిన ఒకే ఎన్నికలో అప్పటి ప్రభుత్వాలు ఎన్నో అభివృద్ధికరమైనటువంటి పంచవర్ష ప్రణాళికలను తీసుకురావడం జరిగింది కానీ కుటుంబ పాలన జరగదేమోనని భయంతో ఒకే దేశం ఒకే ఎన్నికను తుంగలో తొక్కి వివిధ కాలాలకు అనుకూలమైన ఎన్నికలను అప్పటి ప్రైమ్ మినిస్టర్ ఇందిరా గాంధీ పక్కన పెట్టారు.భారతీయ జనతా పార్టీ 1984లో మరియు 2019,2024 ఎన్నికల బిజెపి మేనిఫెస్టో హాలో ఉంచడం జరిగింది కానీ లోక్ సభలో మరియు రాజ్యసభలో సరియైన సంఖ్యాబలం లేకపోవడంతో దీనిని అమలు చేయలేక పోయినది ఇప్పుడైనా ప్రజలందరూ మేల్కొని ఒకే దేశం ఒకే ఎన్నికను ప్రోత్సహించి అమలుపరిచే విధంగా ప్రజలను చైతన్యవంతం చేయాలని వారు సూచించడం జరిగింది.




ఈ కార్యశాలకు మండల పార్టీ అధ్యక్షులు బత్తుల రంజిత్ కుమార్ మండల కన్వీనర్ రాజారెడ్డి, కుశీల పవన్,జిల్లా కిషన్ మోర్చా అధ్యక్షులు ఏలేటి చిన్నాలింగారెడ్డి ,మేధావులు జ్ఞానవంతులు వివిధ గ్రామాల నుండి విచ్చేసినటువంటి సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**జీఎం ఇండస్ట్రీస్ హనుమంతు...**
**డీఈఈటి (డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్చేంజ్ ఆఫ్ తెలంగాణ) ద్వారా ప్రైవేట్ రంగంలో ఉద్యోగ అవకాశాలు...**
**జిల్లా ఉపాధి కల్పన అధికారి రాఘవేందర్...**
**ప్రభుత్వ పథకాలపై యువత, విద్యార్థులకు అవగాహన సదస్సు...**




అక్షర విజేత, రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని జీఎం ఇండస్ట్రీస్ హనుమంతు పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశాల మేరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు పీఎంఈజీపీ, పీఎంఎఫ్ఎంఈ, డీఈఈటీ, పీఎంఐఎస్, విశ్వకర్మ యోజన అంశాలపై యువత, పాలిటెక్నిక్, ఇంజనీరింగ్, ఐటీఐ, డిగ్రీ ఫైనలియర్ విద్యార్థులు దాదాపు 500 మందికి మంగళవారం అవగాహన సదస్సు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జీఎం ఇండస్ట్రీస్ హనుమంతు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న స్వయం ఉపాధి పథకాలను వినియోగించుకొని ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. యువతకు శిక్షణ అందిస్తూ ఉపాధి అవకాశాలు కల్పించే పథకాలను ప్రభుత్వాలు అమలు చేస్తున్నాయని వివరించారు. మార్కెట్ లో వస్తున్న నూతన టెక్నాలజీ, యంత్రాలు అప్డేట్ పై ఎప్పటికప్పుడు సమాచారం ఉండాలని పేర్కొన్నారు. మార్కెట్ కు అనుగుణంగా విభిన్నమైన యూనిట్లు స్థాపించి ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. డీఈఈట్ (డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్చేంజ్ ఆఫ్ తెలంగాణ) అప్లికేషన్ పై జిల్లా ఉపాధి కల్పన అధికారి రాఘవేందర్ యువతీ, యువకులకు వివరించారు. డీఈఈటీను రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిందని, ఇందులో నమోదైతే విద్యార్థులకు ఉన్న నైపుణ్యాల అర్హత ప్రకారం ప్రైవేట్ రంగంలో ఉన్న ఉద్యోగ అవకాశాల వివరాలు తెలుస్తాయని, నిరుద్యోగులకు పరిశ్రమలకు వారధిగా ఇది పనిచేస్తుందని అన్నారు. ఐటిఐ, పాలిటెక్నిక్, డిగ్రీ, ఇంజనీరింగ్, ఫార్మసీ, ఇతర ఉపాధి కోర్సులు చదివిన విద్యార్థులు డీఈఈటి లో రిజిస్టర్ చేసుకోవడం ద్వారా ప్రభుత్వ మరియు ప్రైవేటు రంగంలో ఉపాధి పొందే అవకాశాలు మెరుగు అవుతాయని జిల్లా ఉపాధి కల్పన అధికారి రాఘవేందర్ అన్నారు. ఈ అవగాహన సదస్సులో డీఆర్డీఓ శేషాద్రి, ఏడీ ఇండస్ట్రీస్ భారతి, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, ఈడీ ఎస్సీ కార్పొరేషన్ స్వప్న పాల్గొన్నారు.

# ఆన్లైన్ గేమ్,ఐపీఎల్ బెట్టింగ్‌తో జీవితాలు నాశనం చేసుకోవద్దు

## చందుర్తి సిఐ జి. వెంకటేశ్వర్లు...

**అక్షర విజేత, చందుర్తి / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :**




ఆన్లైన్ గేమ్, ఐపీఎల్ బెట్టింగ్ లతో యువత తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని చందుర్తి సిఐ జి. వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. క్రికెట్ బెట్టింగ్ లు చేసి డబ్బులు కోల్పోయి ఆర్థిక ఇబ్బందులకు లోనై ఎలాంటి అనర్థాలకు పాల్పడవద్దని అన్నారు. మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో సిఐ మాట్లాడుతూ దేశంలో ధనాధన్ ఆటగా పేరొందిన ఐపియల్ క్రికెట్ సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో యువత గెలుపు ఓటములు పై పందాలు కాయవద్దని అన్నారు. అలాంటి వాటికి పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇటీవలి కాలంలో తేలికగా డబ్బు సంపాదించాలనే ఆశతో యువకులు ఆన్ లైన్ బెట్టింగులు, క్రికెట్ బెట్టింగ్ లు చేస్తూ నష్టపోయి వత్తిడి తట్టుకోలేక ఆత్మహత్యలకు పాల్పడుతూ తమ జీతాలను అర్థాంతరంగా చాలించడమే కాకుండా తల్లి దండ్రులకు కడుపుకోత మిగులుస్తున్నారని అన్నారు. ఐసీసీ నిర్వహించేది క్రికెట్ ఆటే కానీ, బెట్టింగ్ తిమింగలాలకు అది ఫక్తు వ్యాపారం. పెద్దచేప రూపంలో చిన్న చేపలను మింగే ఆట. దీనిపట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రస్తుతం ఐపియల్ సీజన్ నడుస్తున్న పరిస్థితుల్లో తల్లిదండ్రులు పిల్లలను గమనిస్తూ ఉండాలని వారి ప్రవర్తనలో ఏదైనా మార్పులు కనబడితే తక్షణమే స్పందించండని తెలిపారు. లేదంటే డబ్బు తోపాటు ప్రాణాలు కూడా కోల్పోయే ప్రమాదం ఉందని అన్నారు. అలాంటి సంఘటనలు చోటు చేసుకుంటే ఎవరు తీర్చలేని లోటవుతుందని తెలిపారు. ఎవరైనా క్రికెట్ బెట్టింగ్ లకు పాల్పడితే పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని సిఐ వెంకటేశ్వర్లు కోరారు.

# మహిళ అదృశ్యం

**అక్షర విజేత, మోర్తాడ్ :**



మోర్తాడ్ తక్కురివాడ లో నివసిస్తున్న ముడ లలిత (40) ఈ నెల 21న ఇంటి నుండి బయటకు వెళ్లి తిరిగి ఇంటికి రాలేదని మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్లో భర్త గిర్మయ్య ఫిర్యాదు చేయడంతో స్థానిక ఎస్సై బి విక్రమ్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# బండి సంజయ్ పై పోలీసు స్టేషనులో ఫిర్యాదు చేసిన బిఆర్ఎస్ నాయకులు




**అక్షర విజేత: చిగురుమామిడి**

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్ రావు పై నీచమైన, నిరాధారమైన వ్యాఖ్యలు చేయడం ద్వారా కేంద్రమంత్రి బండి సంజయ్ తన అజ్ఞానం, అహంకారాన్ని బయటపెట్టుకున్నారని బి.ఆర్.ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మామిడి అంజయ్య ఆరోపిస్తూ స్థానిక చిగురుమామిడి మండల పోలీస్ స్టేషన్ లో పిటిషన్ ధాఖలు చేసారు.అనంతరం వారు మాట్లాడుతూ బీదర్ లో కేసీఆర్ కుటుంబం నకిలీ కరెన్సీ ప్రింటింగ్ ప్రెస్ నడుపుతుందన్న ఆయన అసంబద్ధ వాదన నేరపూరిత కల్పన మాత్రమే అని వారు ఆరోపించారు.బండి సంజయ్ హెూం శాఖ సహాయ మంత్రిలా ప్రవర్తించడం లేదని విఫలమైన పాలన, వాగ్దానాలు కప్పి పుచ్చడం వాటిపై పెరుగుతున్న ఎదురు దెబ్బల నుంచి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కాపాడేందుకు ఈ కుట్ర పన్నుతున్నట్లు స్పష్టం అవుతుందన్నారు.తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేసి మాజీ ముఖ్యమంత్రి పరువు తీయడం, జాతీయ సంస్థలను నిర్వీర్యం చేయడం రాజ్యాంగ పదవి గౌరవాన్ని ఉల్లంఘించడమే అవుతుంది కాబట్టి బండి సంజయ్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు పెనుకుల తిరుపతి, మండల నాయకులు మహంకాళి కొమురయ్య, మాజీ సర్పంచ్ బోయిని శ్రీనివాస్, నాగేల్లి రాజిరెడ్డి పాల్గొన్నారు.

# గాంధీ విగ్రహానికి ఆశా కార్యకర్తల వినతి !



**అక్షరవిజేత మామడ:**

మంగళవారం రోజున ఆశా కార్యకర్తల రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా నిర్మల్ జిల్లా కేంద్రంలో మరియు మామడ లో గాంధీ విగ్రహం చుట్టూ మానవహారం చేస్తూ ఆశల హక్కులను కాలరాస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వం అని అంటూ గాంధీ విగ్రహానికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. చలో హైదరాబాద్ వెళ్లిన ఆశలను ఎక్కడికి అక్కడ మహిళలు అని చూడకుండా పోలీసులు ఒకరోజు ముందు ప్రతి ఆశ ఇంటికి వెళ్లి ఉదయం నాలుగు గంటల నుంచి అరెస్టు చేయడాన్ని ఖండిస్తున్నాం అనే తెలంగాణ ఆశావర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బి సుజాత ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈరోజు అన్ని మండల కేంద్రాలలో నిరసన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది కాంగ్రెస్ ప్రభుత్వం ఆశాలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని పోరాటం చేసే క్రమంలో ఆశలను నిర్బంధించడం సమంజసం కాదు పోలీసుల తీరు మార్చుకోవాలి. అత్యుత్సాహంతో అరెస్టు చేసిన పోలీసులు ఆశాలకు క్షమాపణ చెప్పాలి ఆశాలకు రాష్ట్ర ప్రభుత్వం వారి డిమాండ్స్ నెరవేర్చేంతవరకు ఇటువంటి నిర్బంధాలు ఎన్ని వచ్చినా మా పోరాటాన్ని ఆపలేము ఆశాలకు కనీస వేతనంపద్దెనిమిది వేలు, పి ఎ పి ఎస్ ఐ సౌకర్యం ప్రమాద బీమా సౌకర్యం యాభై లక్షలు ఇవ్వాలి ఇతర డిమాండ్స్ అన్ని నెరవేర్చాలి కాంగ్రెస్ ప్రభుత్వం ఆశల హక్కులను నిర్వీర్యం చేయకుండా ఈ బడ్జెట్ సమావేశాలు ముగిసేలోపుఆశాలకు వారి సమస్యలు వెంటనే పరిష్కరించాలి.లేనియెడల రాబోయే కాలంలో సమ్మె చేయడానికి సిద్ధంగా ఉన్నాం అని తెలిపారు.కార్యక్రమంలో తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు అనుబంధంనిర్మల్ జిల్లా కమిటీ పాల్గొన్నవారు. జిల్లా ఉపాధ్యక్షురాలు చంద్రకళ జిల్లా కోశాధికారి రామలక్ష్మి జిల్లా నాయకులు భాగ్యలక్ష్మి మంగ,రాణి ,సరోజ సభ్యులు,సంగీత లావణ్య,గంగా,లక్ష్మి కృష్ణవేణి,శారద,పద్మ అనురాధ,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# కాకతీయ ఒలంపియాడ్‌లో టెట్రోనిక రోబోటిక్స్ ఎక్స్ పో



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి**

నగరంలోని కాకతీయ ఒలంపియాడ్ స్కూల్లో మంగళవారం టెట్రోనిక రోబోటిక్స్ ఎక్స్ పో -2025 నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాకతీయ విద్యార్థులు అనేక రకాల ప్రాజెక్ట్ లు తయారు చేసి రోబోటిక్స్ ఎక్స్ పో నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తయారు చేసిన ప్రాజెక్టు వివరాలను వివరించారు. ఈ కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ కుమార్ హాజరై విద్యార్థులు తయారు చేసిన ప్రాజెక్ట్ వివరాలను వాటి ఉపయోగాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ భవిష్యత్తులో ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. ఇలాంటి విద్యను కాకతీయ ఒలంపియాడ్ విద్యార్థులకు విద్యను అందించడం గర్వకారణం అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు జిల్లా విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యా సంస్థల డైరెక్టర్లు సీహెచ్.తేజస్విని, సీహెచ్.రాజ, సీహెచ్.రామోజీ రావు, ప్రిన్సిపాల్ పీవీ నటరాజ్, కో ఆర్డినేటర్ శ్రీలత, రోబోటిక్స్ హెచ్ఓడీ సదానంద్, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రుల పాల్గొన్నారు.

# ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మహాజన సమావేశము

**అక్షర విజేత గరిడేపల్లి**



గరిడేపల్లి మండల పరిధి లోని పొనుగోడు గ్రామంలో మంగళవారం ఉదయం 11 గంటలకు సంఘ కార్యాలయ ఆవరణంలో సమావేశం ఏర్పాటు చేయనైనది ఇట్టి సమావేశంలో సొసైటీ కి సంబంధించిన ఆర్థిక లావాదేవీల గురించి చర్చించి ఆమోదించనైనది ఈ సమావేశంలో పర్సన్ ఇన్చార్జ్ కో-ఆపరేటివ్ డిపార్ట్మెంట్ అసిస్టెంట్ రిజిస్టార్ జే కమలా నేరేడ్చర్ల బ్రాంచ్ మేనేజర్ సతీష్ సంఘ సెక్రెటరీ ఉపేందర్ సంఘ సిబ్బంది మరియు సభ్యులు పాల్గొన్నారు

# డబల్ బెడ్ రూమ్ లో నెలకొన్న సమస్యను పరిస్కారించండి



**అక్షర విజేత, దుండిగల్ :**

దుండిగల్ మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు పీసరి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో డబల్ బెడ్రూమ్ వాసులతో కమిషనర్ ను కలిసి వినతి పత్రం అందచేశారు దుండిగల్ మున్సిపాలిటీ కార్యాలయ ముందు గల డబల్ బెడ్ రూమ్ 3,5,8 బ్లాక్ల నందు మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ఆదేశాలతో ఎంపీ లాడ్స్ నిధులతో పంపు సెట్ల తో కూడిన 3 బోర్లు కలెక్టర్ నుండి శాంక్షన్ రావడం జరిగింది కావున మున్సిపల్ కమిషనర్ వెంకటేష్ నాయక్ ని కలిసి కాలనీలో నీటి సమస్య తీవ్రంగా ఉన్నదని దయచేసి వెంటనే వర్క్ ఆర్డర్ ఇచ్చి బోర్లు వేయించ గలరని కమిషనర్ ని కోరారు గత ఫిబ్రవరి 17 న కాలనీ వాసులు మున్సిపల్ బీజేపీ అధ్యక్షులు పీసరి కృష్ణారెడ్డిని కలిసి మంచినీటి సమస్య తీవ్రత గురించి తెలియజేసారు ఈ యొక్క సమస్య వెంటనే ఎంపీ ఈటల రాజేందర్ దృష్టికి తీసుకవెళితే ఎంపీ మల్కాజ్గిరి పార్లమెంటు పరిధిలో ఎన్ని చోట్ల డబుల్ బెడ్ రూములు ఇండ్లు ఉన్నాయి ఎక్కడెక్కడ నీళ్లు ఇతర సమస్యలు ఉన్నాయో సమాచారం సేకరించమని సహాయకులను ఆదేశించడం జరిగింది గండి మైసమ్మలో గల డబల్ బెడ్ రూమ్ ఇండ్ల నందు బోర్లు మంజూరు చేసారుఈ కార్యక్రమం లో కాలనీ వాసులు గణేష్, నాగమణి, మధు పాల్గొన్నారు.

# సైబర్ నెరలపై,అక్రమ గేమింగ్, బెట్టింగ్ యాప్స్‌పై ప్రజల్లో అవగాహన కల్పించాలి

**స్టేషన్ పరిధిలోని రౌడి, హిస్టరీ షీటర్స్ పై నిఘా ఉంచి తరచు తనిఖీ చేయాలి...**

**కొనరావుపేట పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన జిల్లా ఎస్పీ మహేష్ బి గితే...**



**అక్షర విజేత, కొనరావుపేట / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :**

సైబర్ నేరాలు, అక్రమ గేమింగ్, బెట్టింగ్ యాప్స్ వలన కలిగే అనార్థలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని జిల్లా ఎస్పీ మహేష్ బి గితే అన్నారు. మంగళవారం కొనరావుపేట పోలీస్ స్టేషన్ ని సందర్శించి స్టేషన్ పరిసరాలు, స్టేషన్ ఆవరణలో పలు కేసుల్లో స్వాదీనం చేసుకున్న వాహనాల వివరాలు, స్టేషన్ పరిధిలో నమోదు అవుతున్న, నమోదైన కేసుల వివారలు, స్టేషన్ రికార్డ్ లు పరిశీలించి, పెండింగ్ కేసులపై అరా తీసి త్వరగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా బాధితుల పట్ల తక్షణమే స్పందిస్తూ, ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలను తీర్చాలని సూచించారు. పోలీస్ స్టేషన్ లో హాజరులో ఉన్న సిబ్బందితో మాట్లాడి వారికి కేటాయించబడిన విధులు అడిగి తెలుసుకొని, బ్లూ కోల్ట్, పెట్రో కార్ సిబ్బంది 100 దయల్ కాల్స్ కి తక్షణమే స్పందిస్తూ వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. అధికారులు, సిబ్బంది పెట్రోలింగ్ సమయంలో పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్లను, హిస్టరీ షీటర్స్ లను అనుమానంగా తిరుగుతున్న వ్యక్తులపై నిఘా ఉంచుతూ తనిఖీ చేయాలని, విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా అధికారులు, విలేజ్ పోలీస్ అధికారులు తరచు గ్రామాలు పర్యటిస్తూ ప్రజలతో మమేకం అవుతు ప్రజలకు, యువతకు సైబర్ నెరలపై, అక్రమ బెట్టింగ్, గేమింగ్ యాప్స్ వలన కలుగు అనర్ధాలపై అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సి.ఐ వెంకటేశ్వర్లు, ఎస్.ఐ ప్రశాంత్ రెడ్డి, ట్రైని ఎస్.ఐ రాహుల్ రెడ్డి, సిబ్బంది ఉన్నారు.




# మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో ఆశ వర్కర్ల నిరసన

**అక్షర విజేత ఇల్లంతకుంట:ల**



ప్రస్తుతం రాష్ట్ర అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో ఈనెల 24 వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం తమకు ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు ఫిక్స్ వేతనం రూ 18 వేలు చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, ఎఎన్ఎం ట్రైనింగ్ చేసిన ఆశాలకు పదోన్నతులు కల్పించాలని, ఈఎస్ఐ, పిఎఫ్ , ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని పనిభారం తగ్గించాలని డిమాండ్ చేస్తూ చలో హైదరాబాదు కార్యక్రమానికి బయలుదేరిన ఆశాలను అర్ధరాత్రుల్లు అరెస్టు చేయడం, గృహనిర్బంధించడం , హైదరాబాద్ చేరుకున్న ఆశాలపై పోలీసుల చేత లాఠీచార్జి చేసి దాడి చేయించడాన్ని ఆశ వర్కర్ల యూనియన్ మండల అధ్యక్షురాలు సొల్లు శాంత తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా అధ్యక్షురాలు మాట్లాడుతూ ఆశా వర్కర్లపై ప్రభుత్వం పోలీసుల దౌర్జన్యాన్ని నిరసిస్తూ ఆశా వర్కర్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఇల్లంతకుంట మండలంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో నిరసన ప్రదర్శనలు నిర్వహించడం జరిగిందని తెలిపారు.ఇప్పటికైనా ప్రభుత్వం అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ముగిసే లోపు ఆశా వర్కర్లకు ఇచ్చిన హామీ ప్రకారం ఫిక్స్ వేతనం 18000 /- నిర్ణయించాలి అలాగే ఆశలకు పని భారం తగ్గించాలి,ఆశ వర్కర్ల న్యాయమైన డిమాండ్లను వెంటనే ప్రభుత్వం అమలు చేయాలని కోరుతున్నాం. లేనియెడల మండల జిల్లా స్థాయిలో పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల ఆశ వర్కర్లు కట్కూరి కస్తూరి,తడకపెల్లి అరుణ, విజయ,సా లక్ష్మి,మచ్చ పద్మ, సంతోష, మమత తదితరులు పాల్గొన్నారు.

తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక



## సెయింట్ జాన్స్ హై స్కూల్లో కమ్యూనిటీ ప్రోగ్రాం నిర్వహించిన పోలీసులు



అక్షర విజేత రామకృష్ణాపూర్

రామకృష్ణాపూర్ పట్టణంలోని సెయింట్ జాన్స్ హైస్కూల్లో నిర్వహించినటువంటి కమ్యూనిటీ ప్రోగ్రాం లో ఎస్సై. రాజశేఖర్ మాట్లాడుతూ మహిళల పై అమ్మాయిల పట్ల జరు గుతున్నా నేరాల పట్ల మోసపూరితమైన ఆన్లైన్ బెట్టింగ్ యాప్స్, లోన్ యాప్స్ కోసం ఆన్లైన్ ద్వారా సైబర్ ఫ్రాడ్ ఏ విధంగా జరుగుతుందో పాఠశాలలోని విద్యార్థులందరికీ వివరించడం జరిగింది. ఒకవేళ ఏదైనా ఆన్లైన్ మోసం జరిగినప్పుడు వెంటనే 1930 అను నంబర్ కి కాల్ చేసి సైబర్ క్రైమ్ పోలీసు వారికి వెంటనే ఫిర్యాదు చేయవలసిందిగా అలా చేస్తే తక్షణ న్యాయం జరిగే అవకాశం ఉన్నదని తెలిపారు. అదేవిధంగా ఎవరైనా బాలికల పట్ల కానీ మహిళల పట్లగాని అసభ్యంగా ప్రవర్తిస్తే వారి మీద చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ప్రతి ఒక్క అమ్మాయి స్వీయ రక్షణ విద్యను నేర్చుకొని ఎల్లప్పుడు ధైర్యంగా ఉండాలని, పదవతరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులందరికీ మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఎస్సై తో పాటుగా మంచిర్యాల షీ – టీమ్ సిబ్బంది, హెడ్ కానిస్టేబుల్ జంగు, కానిస్టేబుళ్ళు ఓంకార్, బాలకృష్ణ, సతీష్, సమ్మయ్య పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఒకరికి జైలు శిక్ష

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఓ వ్యక్తికి న్యాయస్థానం రెండు రోజుల జైలు శిక్ష విధించిందని వన్ టౌన్ ఎస్ హెచ్ వో రఘుపతి తెలిపారు. ఈనెల 18వ తేదీన రైల్వే స్టేషన్ వద్ద వాహనాలను తనిఖీ చేస్తుండగా షేక్ జమీర్ అనే వ్యక్తి మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడ్డాడన్నారు. అతడిని కోర్టులో హాజర్చగా రెండు రోజుల జైలు శిక్ష విధిస్తూ న్యాయమూర్తి తీర్పునిచ్చారన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపై వారిపై చర్యలు తప్పవని ఆయన స్పష్టం చేశారు.

## జాతీయ స్థాయి సబ్ జూనియర్ కబడ్డీ పోటీలకు విద్యార్థిని వైష్ణవి ఎంపిక

అక్షర విజేత ఇల్లంతకుంట:



మండలంలోని రహీంఖాన్ పేట ఆదర్శ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని పయ్యావుల వైష్ణవి వికారాబాద్ జిల్లాలో జరిగినటువంటి 34వ రాష్ట్రస్థాయి పోటీలలో అత్యున్నత ప్రతిభ కనబరిచి బీహార్ రాష్ట్రంలో జరిగే జాతీయ స్థాయికి సబ్ జూనియర్ కాబట్టి పోటీలకు ఎంపికై ఇట్టి క్రీడోత్సవాలు ఈ నెల 27 నుండి 30వరకు బీహార్ రాష్ట్రంలో జరుగుతాయి. ఈ ఏంపిక పట్ల రాజన్న సిరిసిల్ల జిల్లా కబడ్డీఅసోసియేషన్ చైర్మన్ ( ప్రభుత్వ విప్) అది శ్రీనివాస్ ,చీఫ్ పాట్రన్ కేకే మహేందర్ రెడ్డి ,వైస్ చైర్మన్ చొప్పదండి ప్రకాష్ , రాష్ట్ర ఉపాధ్యక్షులు సిహెచ్ సంపత్ రావు,అధ్యక్షులు ముస్కు మల్లారెడ్డి , ఉపాధ్యక్షులు బొడ్డు రాములు,సెక్రటరీ సింగరపు తిరుపతి ,కోశాధికారి దేవత ప్రభాకర్, పేట ప్రెసిడెంట్ బి అనిల్ గౌడ్, సెక్రటరీ దేవిడ్సన్, సజిఫ్ సెక్రటరీ నర్రా శ్రీనివాస్ రెడ్డి , సాన బాబు,పాఠశాల ప్రిన్సిపాల్ జి గంగాధర్, వ్యాయమ ఉపాధ్యాయుడు మామిడి శ్రీను అభినందనలు తెలియజేశారు . వికారాబాద్ జిల్లా లో జరిగినటువంటి 34వ రాష్ట్ర స్థాయి లో అత్యున్నత ప్రతిభ కనబరిచి బీహార్ లో జాతీయ స్థాయి లో పాల్గొటునట్టు తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ గాదె స్వప్న, ఉపాధ్యాయులు, ఇల్లంతకుంట స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు,మండల మాజీ ప్రజా ప్రతినిదులు గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన చల్మెడ



అక్షర విజేత, చందుర్తి / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :

చందుర్తి మండలం మల్యాల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పోతరాజు గంగాధర్ ఇటీవల మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను, చందుర్తి మండల కేంద్రానికి చెందిన పాత్రికేయులు నిశాంత్ కూతురు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను బీఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు మంగళవారం పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు. ఈ పరామర్శలో చల్మెడ వెంట మల్యాల గ్రామానికి చెందిన నాయకులు ఈర్లపల్లి రాజు, బుర్ర లక్ష్మి నారాయణ, అబ్రహం, శ్రీనివాస్, శంకర్, శేఖర్, వేణు, నరేశ్, క్రాంతి, దేవలింగు, హాన్మాండ్లు, చందుర్తి మండల అధ్యక్షుడు మ్యాకల ఎల్లయ్య, సీనియర్ నాయకులు చిలుక పెంటయ్య, డప్పుల అశోక్, బైరగోని రమేష్, ఏనుగుల శ్రీనివాస్, తిప్పని శ్రీనివాస్, బత్తుల కమలాకర్, దుమ్మ ఆనంద్, నగేష్, గుడిసె రమేష్ ఉన్నారు.

## దుస్తులు పంపిణీ

అక్షర విజేత ఇల్లంతకుంట:



మండలంలోని అనంతారం గ్రామానికి చెందిన సరస్వతి భజన మండలి సభ్యులకు ప్రముఖ పురోహితులు గంగాధర క్షేత్ర వ్యవస్థాపకులు మూగు నాగరాజు శర్మ గారు దుస్తుల ను అందజేశారు. భజన మండలి కి చెందిన 13మంది సభ్యులకు తెల్ల దుస్తులను అందజే శారు. ఈ కార్యక్రమంలో సరస్వతి భజన మండలి సభ్యులు వికృతి రవి, లక్ష్మణ్ పాల్గొన్నారు.

# రైతాంగ పోరాటం ద్వారానే వ్యవసాయ రంగ సమస్యలకు పరిష్కారం

**కేంద్ర ప్రభుత్వం రైతులను విస్మరించింది**
**ప్రెస్ క్లబ్ నుంచి గోనే రెడ్డి ఫంక్షన్ వరకు భారీ ర్యాలీ**
**అట్టహాసంగా ప్రారంభమైన తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం మూడవ మహాసభలు**




అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :

రైతాంగ పోరాటం ద్వారానే వ్యవసాయ రంగ సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని, రైతులు ఏకం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అన్నారు. మంగళవారం తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం మూడవ మహాసభలు నిజామాబాద్ నగరంలో అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ర్యాలీ మొదట నిజామాబాద్ ప్రెస్ క్లబ్ నుంచి ప్రారంభం కాగా పూలాంగ్ చౌరస్తా మీదిగా గోనె రెడ్డి ఫంక్షన్ హాల్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ రైతు ర్యాలీలో పాల్గొన్న రైతులపై పువ్వులుచల్లి ఆహ్వానం పలికారు పులాంగ్ చౌరస్తాలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం గోనె రెడ్డి ఫంక్షన్ హాల్లో బహిరంగ సభ నిర్వహించారు. ఏ ఐ కే ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఆహ్వాన సంఘం కోశాధికారి కంజర భూమయ్య సభ అధ్యక్షత వహించారు. ఈ బహిరంగ సభకు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ నెల్లి కంటి సత్యం, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు భాగం హేమంత రావు, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా మహా సభలను ఉద్దేశించి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం రైతులను విస్మరించిందని, మూడు నల్ల చట్టాలను తెచ్చి రైతులను నిండా ముంచిందన్నారు. చారిత్రాత్మకమైన రైతుల పోరాటాల ఫలితంగానే మూడు రైతు వ్యతిరేక వ్యవసాయ చట్టాలు రద్దు చేయబడ్డాయని గుర్తు చేశారు. మోడీ ప్రభుత్వం బడా కార్పొరేట్లకు కొమ్ము కాస్తుందని అన్నారు. పేద మధ్యతరగతి రైతులకు న్యాయం జరిగేలా చట్టాలు రూపొందించడం లేదని హెచ్చరించారు. పసుపు బోర్డు తెస్తామని చెప్పి ఎంపీ గా గెలిచిన ధర్మపురి అరవింద్, ఏట్టకేలకు పసుపు బోర్డు ఇచ్చిన పసుపుకు మద్దతు ధర ఇవ్వలేక రైతులను మోసం చేస్తున్నారన్నారు. పసుపు మద్దతు ధర ఇవ్వకుండా రైతులు రోడ్డు నెక్కే పరిస్థితి ఏర్పడేలా చేశారన్నారు. భారతదేశంలో నూటికి 75% మంది రైతులు వ్యవసాయం మీద ఆధారపడ్డారని, వారికి సరైన సదుపాయాలు కల్పించ లేకపోవడంతో పండించిన పంటకు గిట్టుబాటు ధర రాకపోవడంతో ఆత్మహత్యలు చేసుకుంటున్నారని అన్నారు. ప్రభుత్వ గణాంకాల ప్రకారం ప్రతిరోజు దాదాపు 36 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు అంటే అందుకు కారణం ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధివిధానాలేనని అన్నారు. దేశంలో ఎన్నో జీవ నదులు ఉన్నప్పటికీని ఎందుకు రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ప్రశ్నించారు. దేశంలో పంటలు పండే భూములు లేవా? జీవనదులు లేవా? కష్టపడి రైతులు లేరా అని ప్రశ్నించారు.

## న్యాయవాది హత్యపై బార్ నిరసన

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :




రంగారెడ్డి బార్ అసోసియేషన్ న్యాయవాది ఎర్రబాపు హత్యను నిరసిస్తూ నిజామాబాద్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించినట్లు బార్ అధ్యక్షుడు మల్లెపూల జగన్మోహన్ గౌడ్ తెలిపారు. జిల్లాకోర్టు ప్రాంగణంలోని బార్ సమావేశపు హల్ లో నిర్వహించిన అత్యవసర సమావేశంలో మృతుడు ఎర్రబాపుకు నివాళి అర్పించి,కుటుంబ సభ్యులకు సంతాప సందేశం పంపినట్లు ఆయన తెలిపారు.హత్యకు నిరసనగా న్యాయస్థానాలలో కోర్టు విధులను దూరంగా ఉన్నట్లు పేర్కొన్నారు. ఎర్రబాపు హత్యపై సమగ్ర విచారణ జరిపి హంతకులను చట్టంముందు దోషులుగా నిలబెట్టాలని జగన్ కోరారు.దేశ,రాష్ట్ర వ్యాప్తంగా న్యాయవాదులు హంతక ముఠాలచే హత్యలకు గురికావడం ఆవేదన కలిగిస్తున్నదని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. హత్యల పరంపర ఆగాలంటే న్యాయవాదుల రక్షణ చట్టం సమగ్రంగా తయారు చేయాల్సి ఆవశ్యకత ఎంతైనా ఉందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుత అసెంబ్లీ సమావేశాలలో శాసనసభ లో ప్రవేశపెట్టిన న్యాయవాదుల రక్షణ చట్టం ఆమోదించడానికి అన్ని రాజకీయ పార్టీలు అంగీకరించి చట్టరూపం దాల్చడానికి సహకరించాలని జగన్ కోరారు. ఈ ఆందోళన కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యదర్శి వసంత్ రావ్, ఉపాధ్యక్షులు పెండం రాజు, దొంపల్ సురేష్, కార్యదర్శి ఏ దీపక్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రాజేందర్, న్యాయవాదులు విఘ్నేష్ ,పదేగేల వెంకటేశ్వర్ ,బిట్లా రవి, పిల్లి శ్రీకాంత్, ప్రీమ్ కుమార్, సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

# హిందూ పుణ్యక్షేత్రాల యాత్ర పథకం తీసుకురావాలి

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి



హజ్ యాత్ర తరహాలో ప్రతి నియోజకవర్గం నుంచి కనీసం 500 మంది భక్తులు చార్ ధామ్ (కేదార్ నాథ్, బద్రీనాథ్, గంగోత్రి, యమునోత్రి)కు వెళ్లేందుకు ప్రభుత్వం ఆర్థికసాయం అందించాలని అర్బన్ ఎమ్మెల్యే ప్రభుత్వాన్ని కోరారు. అసెంబ్లీ సమావేశంలో మంగళవారం ఆయన మాట్లాడారు. ఇటీవల దాడులలో విగ్రహాలు ధ్వంసం అయిన ప్రతిగుడి పునః ప్రతిష్టాపనకు అయ్యే ఖర్చును ప్రభుత్వమే భరించేలా నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ప్రత్యేకంగా తెలంగాణ టెంపుల్ డెవలప్ మెంట్ అథారిటీని ఏర్పాటు చేసి ఆలయాల ద్వారా వచ్చే ఆదాయాన్ని పారదర్శకంగా స్థానిక అభివృద్ధికి వినియోగించాలని అన్నారు. తెలంగాణ రాక ముందు 87,235 ఎకరాల దేవాదాయ భూములు ఉండేవని, తెలంగాణ వచ్చిన తరువాత 20,124 ఎకరాల భూములు కబ్జాకు గురైతే కేవలం 1146 ఎకరాలకు మాత్రమే కేసులు నమోదయ్యాయని అన్నారు. కబ్జాకు గురైన మిగతా భూముల లెక్క ప్రభుత్వం దగ్గర ఉందా? ఉంటే ఏం చర్యలు తీసుకున్నారో సమాధానం చెప్పాలన్నారు. టూరిజం 2025 30 పాలసీలో రాష్ట్రంలోని ముఖ్యంగా 27 పర్యాటక ప్రాంతాలను గుర్తించారని, 775 కోట్ల బడ్జెట్ తో అభివృద్ధి సాధ్యమా అని ప్రశ్నించారు. కేవలం ప్రాంతాల పేర్లు, స్థలాలు చెప్పారని, కానీ పాలసీ లో వాటిని ఏ రకంగా అభివృద్ధి చేస్తారో సరైన సమాధానం లేదన్నారు. ప్రభుత్వం పాలసీ లో పేర్కొన్న 27 ప్రాంతాలతో పాటు నిజామాబాద్ అర్బన్ లో ఉన్న ఖిల్లా రామాలయాన్ని కూడా అందులో చేర్చి అభివృద్ధి చేయాలని కోరారు.

# బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించాలి

**సిరిసిల్ల గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్యనారాయణ**



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రజలకు అందించిన అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం,దేశంలో బీజేపీ ప్రభుత్వం ఏ విధంగా రాజ్యాంగాన్ని అవమానిస్తూ కించపరుస్తుంది,వ్యవస్థలను నిర్వీర్యం చేస్తున్న విధానాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు జై బాపు – జై భీమ్ – జై సంవిధాన్ నిర్వహిస్తున్నామని సిరిసిల్ల గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్యనారాయణ అన్నారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు,నుడా చైర్మన్ కేశ వేణు అధ్యక్షతన అర్బన్ నియోజకవర్గ జై బాపు జై భీం జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమ సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా అర్బన్ నియోజకవర్గ కార్యక్రమ ఇంచార్జి సిరిసిల్ల గ్రంథాలయ చైర్మన్ సత్యనారాయణ,జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, రాష్ట్ర సహకార యూనియన్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి,కార్యక్రమ రాష్ట్ర ప్రతినిధి ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్ పాల్గొన్నారు. రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో నిజామాబాద్ అర్బన్ లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడం జరుగుతుందని సత్యనారాయణ అన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజారెడ్డి,సీనియర్ కాంగ్రెస్ నాయకులు రత్నాకర్,రాష్ట్ర ప్రచార కమిటీ మెంబర్ జావేద్ అక్రమ్,జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు సంతోష్,యూత్ కాంగ్రెస్ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు గోపి,మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రేవతి,అబ్దుల్ ఎజాజ్,బొబ్బిలి రామకృష్ణ,తంబాకు చంద్రకళ,పోల ఉష,విజయలక్ష్మి,అంతరెడ్డి విజయ్ పాల్ రెడ్డి,వినయ్,యెండల కిషన్,జియా,నరేందర్ గౌడ్,లవంగ ప్రమోద్,సంగెం సాయిలు తదితరులు పాల్గొన్నారు.

printed , published and owned by DR.B.ANILKUMAR, @ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO:2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079, cell :7702866885 ,vijethatelugudaily@gmail.com

